



RNI NO.TGTEL/25/A5224

# జోర్దార్

JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక

అవినీతి అంతం - మా పంతం






కరీంనగర్ సంపుటి : 01 సంచిక : 264 ఆదివారం, అక్టోబర్ 11 2026, పేజీలు - 8 వెల : 2/- epaper.jordar.com


### మోదీజీ ఎంతమంది పోలీసులనైనా తెచ్చుకోండి-

## మేం వెనక్కి తగ్గబోం



**న్యూఢిల్లీ:** దిల్లీ సీజేపీ ఆందోళనల నేపథ్యంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. మోదీ, ఆర్ఎస్ఎస్‌పై తాను పదేళ్లకుపైగా పోరాడుతున్నట్లు తెలిపారు. వారి అసలైన లక్షణం పిరికితనమంటూ ఆరోపించారు. గత 15 ఏళ్లలో దేశానికి ఏం జరిగిందో, అది మళ్లీ జరగనివ్వమని స్పష్టం చేశారు. రాజ్యాంగంపై దాడి చేసిన ఈ పాలకులను దించి తీరుతామని పునరుద్ఘాటించారు. "మోదీ గారూ మీకు నచ్చినట్లు చేయండి. పోలీసులందరినీ రంగంలోకి దించండి. 10 వేలు, 20 వేలు, 50 వేలు మీకు ఎంతమంది కావాలంటే అంతమందిని రప్పించండి. నాయకులు, యువకులు అందరినీ అరెస్టు చేయండి. మేము మిమ్మల్ని చుట్టుముట్టాం, వెనక్కి తగ్గే ప్రసక్తే లేదు. యువతా మిమ్మల్ని చూస్తుంటే గర్వంగా ఉంది. నిరసనలను కొనసాగించండి"" అని పేర్కొన్నారు. ఈ మేరకు సోషల్ మీడియాలో వీడియో రిలీజ్ చేశారు. మోదీ, అమిత్‌షా, మోహన్‌భాగవత్, జ్ఞానేశ్‌కుమార్, అజిత్ ధోబాల్ విలన్లు అంటూ ఎద్దేవా చేశారు.

### విద్యుత్ సమస్య ఉంది

## పొదుపుగా వాడుకోండి

- ఎల్‌నినో పరిస్థితులపై ఉన్నతాధికారులతో సీఎం రేవంత్‌రెడ్డి సమీక్షించారు.
- ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులు, ప్రభుత్వం చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు.



**హైదరాబాద్ :** విద్యుత్ సమస్య తీవ్రతరమయ్యే ప్రమాదం పొంచి ఉందన్న సీఎం రేవంత్ రెడ్డి అందుబాటులో ఉన్న విద్యుత్‌ను పొదుపుగా వాడుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఎల్‌నినో పరిస్థితులపై సీఎస్, సీఎంవో ఉన్నతాధికారులతో సీఎం సమీక్షించారు. ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థితులు, ప్రభుత్వం చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. ఈ సమీక్షలో నరేందర్‌రెడ్డి, రామకృష్ణారావు, సీఎస్ సంజయ్ జాజు, డీజీపీ ఆనంద్ పాల్గొన్నారు. విద్యుత్‌ను పొదుపుగా వాడుకోవాలి ఎల్‌నినో వల్ల భవిష్యత్‌లో తీవ్ర సంక్షోభం ఎదుర్కోవాల్సి ఉందని, వచ్చే జూన్ వరకు సాగు, తాగు నీరు, వ్యవసాయం, విద్యుత్ సమస్యలపై యాక్షన్ ప్లాన్ రూపొందించాలని అధికారులకు ఆదేశించారు. విద్యుత్ కొనుగోలుకు ప్రభుత్వం ఎంత ఖర్చు చేసేందుకైనా సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. మార్కెట్‌లో విద్యుత్ అందుబాటులో లేదని, ఉత్పత్తి అవుతున్న కరెంట్?ను పొదుపుగా వాడుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. విద్యుత్ ఆధారిత పనులను తాత్కాలికంగా వాయిదా వేస్తే మంచిదని సూచించారు. చుక్క నీరు కూడా వృధా కాకూడదు ప్రతీ కార్యాచరణలో ప్రజలను భాగస్వాములను చేయాలని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఎల్‌నినో ప్రభావంపై , సినిమా, మీడియా, వివిధ మాధ్యమాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. నీటి సమస్య తీవ్రతరం కాకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని, చుక్క నీరు కూడా వృధా కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.

### ఏపీలో బీసీ రిజర్వేషన్ల అమలుకు

## కేబినెట్ గ్రీన్‌సిగ్నల్



**అమరావతి:** ఎల్‌నినో ప్రభావంపై రైతుల్లో అవగా హన కల్పించాలని ముఖ్యమంత్రి చం ద్రబాబు సూచించారు. రాష్ట్ర సచివా లయంలో ఆర్టీజీఎస్ కేంద్రం నుంచి వివిధ శాఖల పనితీరుపై సీఎం చర్చించారు. ఈ ఏడాది అంతటా ఎల్‌నినో ప్రభావం చాలా ఎక్కువగా ఉంటుందని అంచనాలు వస్తున్న నేపథ్యంలో ఇప్పటికే తీసుకున్న చర్యలతో పాటు, రైతుల్లో మరింత అవగాహన కల్పించాలని సీఎం ఆదేశించారు. ఎల్‌నినో ప్రభావం వల్ల ఉత్పన్నమయ్యే పరిణా మాలను రైతులకు వివరించడంతోపాటు ప్రత్యామ్నాయ పంటలు వేసుకునేలా రైతులను ప్రోత్సహించాలని సూచించారు. ఏ ప్రాంతాల్లో ఏయే పంట సాగు చేయాలనే దానిపై రైతులకు వివరించాలని ముఖ్యమంత్రి చెప్పారు. పంటల బీమా యాక్షన్ ప్లానను అమలు చేయాలని సూచించారు. రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాల్లో ప్రభుత్వ సేవల విషయంలో కొంత గ్యాప్ ఉందని సీఎం చంద్రబాబు అన్నారు. ఆలూరు నియోజకవర్గ పర్యటనలో ఉద్యోగుల పనితీరు క్షేత్రస్థాయిలో ప్రజల నుంచి వచ్చిన ప్రతిస్పందనను అధికారుల వద్ద సీఎం చంద్రబాబు ప్రస్తావించారు. విద్యార్థులకు సైకో మెట్రిక్ టెస్టులు : చదువులో టాపర్ అయిన రంపచోడవరం విద్యార్థి శివాని చనిపోవడం చాలా ఆవేదన కలిగించిందన్నారు. విద్యార్థుల మానసిక ఆరోగ్యాన్ని పరిశీలించేందుకు సైకో మెట్రిక్ టెస్టులను చేయించాలని విద్యా శాఖ ఆదేశించిందని, ఆ దిశగా చర్యలు తీసుకు ంటున్నామని అధికారులు సీఎంకు వివరిం చారు. మానసిక పరిస్థితిని అంచనా వేసేందుకు నిపుణుల సేవలు తీసుకోవడంతోపాటు టీచర్లకు కూడా అవసరమైన మేరకు శిక్షణ ఇవ్వాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ప్రధాని ఏపీ పర్యటనపై సమీక్ష : మరోవైపు భోగాపురం ప్రారంభోత్సవ ఏర్పాట్లపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. సచివాలయంలో సమావేశం నిర్వహించారు.

## హైదరాబాద్ హైస్పీడ్ రైల్.. భూసేకరణపై కేంద్రం కీలక ప్రకటన



**హైదరాబాద్:** హైదరాబాద్ కేంద్రంగా నిర్మించతలపెట్టిన మూడు హైస్పీడ్ రైల్ కారిడార్ల విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. ఈ ప్రాజెక్టులకు సంబంధించి ప్రస్తుతం అలైన్‌మెంట్ అధ్యయనాలు మాత్రమే జరుగుతున్నాయని, భూసేకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వాలకు ఎటువంటి ప్రతిపాదనలు పంపలేదని స్పష్టం చేసింది. ఈ దశలో హైస్పీడ్ రైల్ పేరుతో ఎవరైనా భూసేకరణకు పాల్పడితే అది చట్టవిరుద్ధం అవుతుందని స్పష్టం చేసింది. కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి శనివారం ఢిల్లీలో కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌తో సమావేశమయ్యారు. ఈ భేటీలో హైదరాబాద్–చెన్నై, హైదరాబాద్–బెంగళూరు, హైదరాబాద్–పుణె హైస్పీడ్ రైల్ కారిడార్ల పురోగతిపై చర్చించారు. సమావేశం అనంతరం ఈ వివరాలను కిషన్ రెడ్డి 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా పంచుకున్నారు. "రైల్వే మంత్రి స్పష్టం చేసిన దాని ప్రకారం.. సంబంధిత రాష్ట్ర ప్రభుత్వాలకు ఎటువంటి భూసేకరణ అభ్యర్థనలు పంపలేదు. ఈ దశలో హైస్పీడ్ రైల్ పేరుతో జరుగుతున్న ఏ భూసేకరణ అయినా చట్టవిరుద్ధం" అని కిషన్ రెడ్డి తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ప్రాజెక్టుల అలైన్‌మెంట్ ఖరారైన తర్వాతే ఆ వివరాలను రాష్ట్ర ప్రభుత్వాలతో, రైతులతో పంచుకోవడం జరుగుతుందని మంత్రి హామీ ఇచ్చారని తెలిపారు.

## కాంగ్రెస్ 'ఓటు చోరీ' ఆరోపణలను తిప్పికొట్టండి



**హైదరాబాద్,** ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియపై కాంగ్రెస్ చేస్తున్న 'ఓటు చోరీ' ఆరోపణలను క్షేత్రస్థాయిలో బలంగా తిప్పికొట్టాలని బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రాంచందర్ రావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగానే ఎన్నికల కమిషన్ (ఈసీ) పారదర్శకంగా ఓటర్ల జాబితాను సిద్ధం చేసిందని ఆయన స్పష్టం చేశారు. శనివారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ ముఖ్య నేతలు, మీడియా ప్యానలిస్టులతో జరిగిన సమావేశంలో రాంచందర్ రావు మాట్లాడారు. దొంగ ఓట్ల తొలగింపుపై కాంగ్రెస్ చేస్తున్న అసత్య ఆరోపణలను ఖండించారు. వరుస ఎన్నికల్లో ఓటమి పాలవుతున్న కాంగ్రెస్ పార్టీ, రాజ్యాంగబద్ధ సంస్థలపై బురదజల్లే ప్రయత్నం చేస్తోందని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ చేపట్టిన 'ఓటు చోరీ' ప్రచారాన్ని ప్రజల్లో ఎండగట్టాలని, ప్రజాస్వామ్యంలో స్వచ్ఛమైన ఓటర్ల జాబితా వల్ల కలిగే ప్రయోజనాలను వివరించాలని ఆయన పార్టీ శ్రేణులకు సూచించారు. ఓటర్ల జాబితా నుంచి తమ మద్దతుదారుల పేర్లను అక్రమంగా తొలగిస్తున్నారని ఆరోపిస్తూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేస్తున్న నేపథ్యంలో రాంచందర్ రావు ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ అంశంపై కాంగ్రెస్ నేతలు ఇప్పటికే పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పాటు, జాతీయ స్థాయిలో రాష్ట్రపతిని కూడా కలిసి తమ వాదనలు వినిపించారు.

## బీఆర్ఎస్ తప్పుడు ప్రచారాన్ని ప్రజలు నమ్మలేదు

### పదేళ్ల బీఆర్ఎస్ పాలనలోని భూ అక్రమాలను వెలికితీస్తున్నామని వెల్లడి



**హైదరాబాద్ :** గత ఏడాదితో పోలిస్తే రిజిస్ట్రేషన్ల ఆదాయం 21 శాతానికి పైగా పెరిగిందన్న పొంగులేటి ఇదే రేవంత్ రెడ్డి సమర్థ పాలనకు నిదర్శనమని వ్యాఖ్యతెలంగాణలో భూముల విషయంలో బీఆర్ఎస్ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ప్రజలు తిరస్కరించారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమర్థ పాలనపై విశ్వాసం ఉంచారని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో భూములు, ఆస్తుల రిజిస్ట్రేషన్లు గణనీయంగా పెరగడమే ఇందుకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఈ అంశంపై ఆయన 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా స్పందించారు. 2026-27 ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్ నుంచి ఆగస్టు మధ్య కాలంలో వ్యవసాయ, వ్యవసాయేతర ఆస్తుల రిజిస్ట్రేషన్ల ద్వారా ప్రభుత్వ ఆదాయం భారీగా పెరిగిందని వివరించారు. గత ఏడాదితో పోలిస్తే స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ ఆదాయం 21.86 శాతం వృద్ధి చెందిందని తెలిపారు. ఈ గణాంకాలే ప్రభుత్వ పనితీరుకు, సీఎం రేవంత్ రెడ్డి పాలనా సామర్థ్యానికి నిదర్శనమని స్పష్టం చేశారు. రాజకీయ లబ్ధి కోసం భూములపై బీఆర్ఎస్ చేసిన అసత్య ప్రచారాలను, ఆరోపణలను ప్రజలు నమ్మలేదని పొంగులేటి అన్నారు. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో జరిగిన భూ అక్రమాలను తమ ప్రభుత్వం వెలికితీస్తోందని తెలిపారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న భూ సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపుతూ, ప్రజలకు వివాదరహిత భూములను అందించేందుకు కృషి చేస్తున్నామని ఆయన వివరించారు.

### బేబీ రుక్సానాకు మెరుగైన వైద్యం, ఆమె తల్లికి ఉద్యోగం కల్పిస్తాం



**హైదరాబాద్, అక్టోబరు 10 :** గాంధీ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న బేబీ రుక్సానా ఆరోగ్య పరిస్థితిపై తెలంగాణ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆరా తీశారు. మంత్రి ఆదేశాలతో ఆయన కార్యాలయ అధికారులు శనివారం ఉదయం గాంధీ హాస్పిటల్‌కు వెళ్లి పాప, ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించారు. హాస్పిటల్ సూపరింటెండెంట్, డాక్టర్ ఉషారాణితో మంత్రి ఫోన్‌లో మాట్లాడి పాప ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. పాపకు పుట్టుకతోనే పెద్ద పేగు సమస్య ఉందని, ఈ సమస్యకు చిన్నారికి పుట్టినప్పుడే నీలోఫర్‌లో సర్జరీ చేశారని ఉషారాణి తెలిపారు. ఇటీవలే గాంధీలో పాపకు మరో సర్జరీ జరిగిందని, మరో మూడు నెలల తర్వాత ఇంకొక సర్జరీ చేయాల్సి ఉందని ఆమె వివరించారు.

## జగన్‌కు ఈడీ షాక్

### అక్రమాస్తుల కేసులపై హైకోర్టును ఆశ్రయించిన ఏజెన్సీ




**హైదరాబాద్ :** ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి సంబంధించిన అక్రమాస్తుల కేసుల విచారణను వేగవంతం చేయాలని కోరు తూ 'ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్' (ఈడీ) తెలం గాణ హైకోర్టును ఆశ్రయించింది. ఈ కేసుల్లో రోజువారీ విచారణ జరిపి, త్వరితగతిన పరిష్క రించేలా ఆదేశాలు ఇవ్వాలని ఈడీ తన పిటి షన్‌లో అభ్యర్థించింది. సుదీర్ఘకాలంగా పెండిం గ్‌లో ఉన్న ఈ కేసులకు సంబంధించి ఈడీ దాఖలు చేసిన తొమ్మిది చార్జిషీట్లు దాదాపు దశాబ్ద కాలంగా సీబీఐ ప్రత్యేక కోర్టులో పెం డింగ్‌లో ఉన్నాయని ఈడీ తెలిపింది. నింది తులు దాఖలు చేసిన డిశ్చార్జ్ పిటిషన్లు పరిష్కా రం కాకపోవడం వల్లే విచారణ ముందుకు సాగడం లేదని పేర్కొంది. విచారణకు జగన్‌తో పాటు ఇతర నిందితులంతా వ్యక్తిగతంగా హాజరయ్యేలా ఆదేశించాలని కూడా ఉన్నత న్యాయస్థానాన్ని కోరింది. గత కొన్నేళ్లుగా ఈ కేసుల్లో ప్రత్యేక కోర్టుల విచారణ, ఉన్నత న్యాయస్థానాల్లో సవాళ్లు వంటి పలు న్యాయపరమైన ప్రక్రియలు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా ఈడీ దాఖలు చేసిన పిటిషన్‌పై తదుపరి విచారణ జరగాల్సి ఉంది.

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం



# దివ్యాంగుల ఆశ్రమానికి 50 కిలోల బియ్యం విరాళం




**జమ్మికుంట,జోర్దార్ ప్రతినిధి:**హుజూరాబాద్‌కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జమ్మికుంట లోని సాయి దివ్యాంగుల విద్యార్థుల ఆశ్రమానికి 50 కిలోల బియ్యాన్ని ట్రస్ట్ నిర్వాహకులు,సామాజిక కార్యకర్త డాక్టర్ గంగిశెట్టి జగదీశ్వర్ అందజేశారు. రిటైర్డ్ టీచర్ ఇనుగాల ప్రసాద్ కూరగాయలను విరాళంగా ఇచ్చారు.

ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకులు బుచ్చి రాములు మాట్లాడుతూ, ట్రస్ట్ గతంలోనూ విద్యార్థులకు దుప్పట్లు, టవల్స్, బియ్యం అందించి సహకరించిందని తెలిపారు. ఆశ్రమానికి అండగా నిలుస్తున్న ట్రస్ట్ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆశ్రమ సిబ్బంది, దివ్యాంగ విద్యార్థులు పాల్గొన్నారు.

# వలస కార్మికుల జీవితాల్లో రోడ్డు ప్రమాదం విషాదం



**జోగులాంబ గద్వాల,జోర్దార్ ప్రతినిధి:**జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలంలోని హిందువాసి, సల్కాపురం, మల్లాపురం, గట్టు, మాచర్ల, చింతలకుంట తదితర గ్రామాల నుంచి ఉపాధి కోసం ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లిన కార్మికులకు భారత్‌మాల రహదారిపై జరిగిన ప్రమాదం విషాదాన్ని నింపింది. ఈ ప్రమాదంలో కార్మికుడు మృతి చెందగా, ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. స్థానికంగా ఉపాధి అవకాశాలు లేక కుటుంబ పోషణ కోసం వలస వెళ్లాల్సి వస్తోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వం స్పందించి నడిగడ్డ ప్రాంతంలో ఉపాధి అవకా శాలు పెంచడంతో పాటు వలస కార్మికుల భద్రతకు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# 41.85 లక్షలతో ఇల్లంద ఊర చెరువు కట్ట అభివృద్ధి పనులు



**వర్ధన్నపేట,జోర్దార్ ప్రతినిధి:**వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలోని ఊర చెరువు కట్ట మరమత్తు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు శనివారం శంకుస్థాపన చేశారు. రూ. 41.85 లక్షల నిధులతో చేపట్టనున్న ఈ పనులను నాణ్యతా ప్రమాణాలతో త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. చెరువుల అభివృద్ధి రైతులకు సాగునీటి అవసరాలు తీర్చడంతోపాటు భూగర్భ జలాల పెంపునకు దోహదపడుతుందని తెలిపారు. పనుల సమయంలో సాగునీటి సరఫరాకు అంతరాయం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పోశాల వెంకన్న, ఐనవోలు దేవస్థానం చైర్మన్ ప్రభాకర్ గౌడ్,ఇల్లంద మార్కెట్ చైర్మన్ నరకుడ వెంకటయ్య, ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ,రోస్టర్ విధానానికి వ్యతిరేకంగా 11న మాలల సభ




- ఆదిలాబాద్‌లోని మాల సంక్షేమ సంఘ భవనంలో సమావేశం

**ఆదిలాబాద్,జోర్దార్ ప్రతినిధి:**ఎస్సీ వర్గీకరణ,రోస్టర్ పాయింట్లలో అనుసరిస్తున్న విధానానికి వ్యతిరేకంగా ఈ నెల 11న ఆదివారం ఉదయం 11 గంటలకు ఆదిలాబాద్‌లోని న్యూ హౌసింగ్ బోర్డు కాలనీలో ఉన్న మాల సంక్షేమ సంఘ భవనంలో మాలల సభ నిర్వహించనున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు కొప్పుల రమేష్ తెలిపారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ నాయకుడు డాక్టర్ మందాల భాస్కర్ ఆయన బృందం సభకు హాజరవుతారని పేర్కొన్నారు. మాల సంక్షేమ సంఘం మండల, గ్రామ కార్యవర్గ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు సుకన్య,అసోసియేట్ అధ్యక్షులు పాశం రాఘవేంద్ర, ముచ్చ రఘు, నాయకులు సింగరి అశోక్, గైని ప్రకాష్,మేదరి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతిని ఆరాధించే పూల పండుగ.. బతుకమ్మ

- తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా తొమ్మిది రోజుల వేడుకలు
- ఆడపడుచుల ఆటపాటలతో పల్లెల్లో పండుగ శోభ




**హనుమ కొండ ,జోర్దార్ ప్రత్యేక కథనం:**ప్రకృతిని ఆరాధిస్తూ, పూలను పూజిస్తూ, ఆడపడుచులంతా ఒక్కచోట చేరి ఆనందోత్సాహాల మధ్య జరుపుకునే అపురూపమైన పండుగ బతుకమ్మ. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఈ పండుగకు ప్రత్యేక విశిష్టత ఉంది. బతుకమ్మ అంటే బతుకు అమ్మా అని ఆడబిడ్డలను మనసారా ఆశీర్వదించే భావనతో పాటు ప్రకృతిని గౌరవించే సంప్రదాయం కూడా ఇమిడి ఉంది. ఆశ్వయుజ మాసంలో తొమ్మిది రోజుల పాటు జరిగే బతుకమ్మ వేడుకలు ఎంగిలిపూల బతుకమ్మతో ప్రారంభమై సద్దుల బతుకమ్మతో ముగుస్తాయి. ఒక్కోరోజు ఒక్కో పేరుతో బతుకమ్మను అలంకరించి, వివిధ రకాల రంగురంగుల పూలతో పేర్చి గౌరమ్మను ప్రతిష్ఠించి పూజిస్తారు. సాయంత్రం వేళల్లో మహిళలు, యువతులు సంప్రదాయ దుస్తులు ధరించి బతుకమ్మల చుట్టూ తిరుగుతూ పాటలు పాడుతూ ఆటపాటలతో సందడి చేస్తారు. అనంతరం సమీపంలోని చెరువులు, జలవనరుల్లోబతుకమ్మలను నిమజ్జనం చేస్తారు. పూలు విరబూసే కాలంలో, వర్షాలతో జలవనరులు కళకళలాడే సమయంలో జరుపుకునే ఈ పండుగ ప్రకృతికి, మానవ జీవితానికి ఉన్న అనుబంధాన్ని చాటిచెబుతుంది. పల్లెల్లో బొడ్డెమ్మ సంప్రదాయాన్ని కూడా పాటిస్తూ మహిళలు ప్రకృతి ఆరాధనలో భాగస్వా ములవుతారు. పాడిపంటలు సమృద్ధిగా పండాలని, రైతుల జీవితాలు సుఖసంతో షాలతో సాగాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని గౌరమ్మను ప్రార్థిస్తారు. బతుకమ్మ పండుగ సామాజిక ఐక్యతకు కూడా ప్రతీక. పేద గొప్పా అనే భేదాలు లేకుండా గ్రామంలోని మహిళలంతా ఒకచోట చేరి వేడుకల్లో పాల్గొంటారు. పాటల రూపంలో సంప్రదాయాలను భావితరాలకు అందిస్తున్నారు. ఒకప్పుడు తెలంగాణ పల్లెలకే పరిమితమైన ఈ పండుగ నేడు దేశవిదేశాల్లోనూ ఘనంగా నిర్వహించ బడుతూ తెలంగాణ సంస్కృతి వైభవాన్ని ప్రపంచానికి చాటుతోంది.

ప్రకృతిని ప్రేమించడం, పూలను గౌరవించడం, పాడిపంటలతో పల్లెలు పచ్చగా ఉండాలని ఆకాంక్షించడం, ఆడపడుచుల ఆత్మీయతను చాటడం వంటి ఎన్నో విశిష్టతల సమాహారమే బతుకమ్మ పండుగ. అందుకే తెలంగాణ ప్రజల హృదయాల్లో ఈ పండుగకు ప్రత్యేక స్థానం ఉంది.

# రిమ్స్ ఘటనకు ఎలుకలు కొరికిన ఏసీ వైర్లే కారణం!

- ఐదుగురు పసికందుల మృతిపై నిపుణుల కమిటీ నివేదిక
- బాధ్యులపై చర్యలకు సిద్ధమవుతున్న ప్రభుత్వం




**ఆదిలాబాద్,జోర్దార్ ప్రతినిధి:**ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రిలో ఐదుగురు పసికందుల మృతికి దారితీసిన ఘటనపై ప్రభుత్వం నియమించిన ఆరుగురు సభ్యుల నిపుణుల కమిటీ 50 పేజీల నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. ప్రత్యేక నవజాత శిశువుల సంరక్షణ విభాగం (ఎస్ఎన్‌సీయూ)లో ఏసీ వైర్లను ఎలుకలు కొరకడంతో షార్ట్ సర్క్యూట్ జరిగి, ఏసీ నుంచి వెలువడిన దట్టమైన పొగ కారణంగా చిన్నారులు మృతి చెందినట్లు నివేదికలో పేర్కొన్నట్లు సమాచారం. గత నెల 21వ తేదీ అర్ధరాత్రి జరిగిన ఈ ప్రమాదంలో ఊపిరాడక ఐదుగురు పసికందులు ప్రాణాలు కోల్పోగా, ఇతర చిన్నారులను కార్పొరేట్ ఆసుపత్రులకు తరలించారు. వారు కోలుకున్నట్లు అధికారులు తెలిపారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం ఇప్పటికే ఒక్కొక్కరికి రూ. 5 లక్షల పరిహారం అందించింది. ఆసుపత్రి నిర్వహణలో లోపాలు, భద్రతా ప్రమాణాల నిర్లక్ష్యాన్ని నివేదిక ఎత్తిచూపినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో రిమ్స్ డైరెక్టర్, సూపరింటెండెంట్లను బాధ్యతల నుంచి తప్పించి కొత్త అధికారులను నియమించేందుకు వైద్యారోగ్య శాఖ చర్యలు చేపట్టినట్లు సమాచారం. బాధ్యులపై చర్యలతో పాటు భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కమిటీ సూచించినట్లు తెలిసింది.

## బతుకమ్మ

వచ్చింది వచ్చింది..
బతుకమ్మ పండగ
ఆడువారి యెదలల్లో
సంబరాలు నిండగ.

పలురకముల పూలు తెచ్చి
గుత్తులు గుత్తులు గా గుచ్చి
పళ్ళెములో వొకటోకటిగ
వర్తులముగ వరుస పేర్చి
బతుకమ్మకు రూపమ్మును
ఇచ్చినారు,
చుట్టూ తిరిగి కర్పూరము
హారతిచ్చినారు.
గుడి ముందో గడి ముందో
గుంపులు గుంపులుగా చేరి
అందాలను ఒలకబోస్తు
అణువణువున పులకరిస్తూ
బతుకమ్మలచుట్టు ముట్టినారు
ఆడువారు చేతులతో
చప్పట్లు కొట్టినారు.

ఆటలాడి పాటపాడి
తోటివారి తోడగూడి
కోలాటా లేసినారు
ఓరచూపు చూసినారు,
మగలను మురిపాల
ముంచినారు..
మగువలంతా
మందహాసములను
పంచినారు.




**ఎన్.రాజేష్-కవి,జర్నలిస్ట్,**
**హైదరాబాద్-9849335757.**

# కిట్స్‌లో ట్రై సిటీ ఏఐ హ్యాకథాన్ ప్రారంభం

- 1500 మంది విద్యార్థుల భాగస్వామ్యం
- 60 శాతానికి పైగా మహిళలు



**హసన్ పర్తి,జోర్దార్ ప్రతినిది:**వరంగల్‌లోని కాకతీయ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (కిట్స్)లో రెండు రోజుల జాతీయస్థాయి ట్రై సిటీ ఏఐ హ్యాకథాన్--2026 శనివారం ఘనంగా ప్రారంభమైంది. కిట్స్ సీఈఎస్--ఏఐ అండ్ ఎంఎల్ విభాగం, హైదరాబాద్‌కు చెందిన సెంటిల్ ఇండియా సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా 1,500 మంది విద్యార్థులుపాల్గొంటున్నారు. వీరిలో 60 శాతానికి పైగా మహిళా విద్యార్థులు ఉండటం విశేషం.

హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే,కిట్స్ అదనపు కార్యదర్శి వొడితల సతీష్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలనతో హ్యాకథాన్‌ను ప్రారంభించారు. వరంగల్, హనుమకొండ, కాజీపేట ప్రాంతాలను ఏఐ,సాంకేతిక ఆవిష్కరణలు,స్టార్టప్‌లకు కేంద్రంగా తీర్చిదిద్దడమే ఈ కార్యక్రమ లక్ష్యమని తెలిపారు. విద్యార్థులు వాస్తవ సమస్యలకు ఏఐ ఆధారిత పరిష్కారాలు రూపొందించాలని కిట్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక్‌రెడ్డి సూచించారు. విజేతలకు రూ. 50 వేల నగదు బహుమతితో పాటు ఇంటర్న్‌షిప్‌లు,నిపుణుల మార్గదర్శకత్వం, ఇంక్యుబేషన్ అవకాశాలు కల్పించనున్నారు.

ఈ కార్యక్రమంలో హనుమకొండ కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, కమిషనర్ ఆఫ్ పోలీ స్ ఎన్. స్వేత,సెంటిల్ ఇండియా వ్యవస్థాపకుడు వంశీ గుగులోత్,కిట్స్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎం.కోమల్‌రెడ్డి, ఏఐ అండ్ ఎంఎల్ విభాగాధిపతి డాక్టర్ జ్యోతి ప్రభ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర వ్యాప్తంగా కల్తీ నూనె విక్రయాల జోరు



అసలే దసరా పండగ ప్రతి ఇంటిలో పిండి వంటలు చేస్తారు వంట నూనెల ధరలు విపరీతంగా పెరిగిపోతుండటంతో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో కల్తీ నూనె విక్రయాలు జోరుగా సాగుతున్నాయనే ఆరోపణలు వినవస్తున్నాయి. కొంత మంది వ్యాపారులు కల్తీనూనె విక్రయిస్తున్నారు. అధికారులు మొక్కుబడిగా తనిఖీలు నిర్వహించి వెళ్తున్నారే తప్ప కల్తీ నూనె విక్రయాలను అరికట్టలేకపోతున్నారనే విమర్శలు ఉన్నాయి. హైదరాబాద్, వరంగల్, కరీంనగర్, వివిధ ప్రాంతాల నుంచి డ్రమ్ములు, క్యాన్లలో నూనెను వివిధ ప్రాంతాలకు తరలించి విక్రయిస్తున్నారు. అలాగే లూజు నూనె పేరుతో విక్రయిస్తున్నారు. కొన్ని ప్రాంతంలలో గిరిజనుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని కొంతమంది వ్యాపారులు నకిలీ నూనెను విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. నాణ్యమైన నూనెనా, కల్తీనూనెనా తెలియని అయోమయ పరిస్థితి ఏర్పడిందని వినియోగదారులు వాపోతున్నారు. మంచినూనె ధర కిలోకు రూ. 180చేరుకుంది. మంచి నూనె ప్యాకెట్లు ఇప్పుడు రూ. 140 నుంచి 180 పెరిగింది. ఇదే ఆసరాగా చేసుకున్న కొంతమంది వ్యాపారులు లూజు నూనె పేరుతో కల్తీనూనె విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. విజిలెన్స్, తూనికల కొలతలు, రెవెన్యూ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో కల్తీనూనె విక్రయాలు జరుగుతున్నాయని ఆరోపిస్తున్నారు. కల్తీనూనెతో అనారోగ్యానికి గురవుతున్నారని, పచ్చడి పెడితే నెల రోజులు కూడా నిల్వ ఉండటం లేదని వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విజిలెన్స్, రెవెన్యూ, ఫుడ్ ఇనస్పెక్టర్ అధికారులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించి కల్తీనూనె విక్రయిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వినియోగదారులు కోరుతున్నారు.

**కామిడి సతీశ్ రెడ్డి**
**జయశంకర్ భూపాలపల్లి జిల్లా.**
**9848445134**

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం



# అలంపూర్‌లో రాష్ట్రస్థాయి అండర్-17 బాలుర హాకీ పోటీలు



**జోగులాంబ గద్వాల,జోర్దార్ ప్రతినిధి:** అలంపూర్ పట్టణంలోని మాంటిస్సోరి హైస్కూల్‌లో అక్టోబర్ 12 నుంచి 14 వరకు నిర్వహించనున్న 70వ రాష్ట్రస్థాయి పాఠశాలల క్రీడా సమాఖ్య అండర్--17 బాలుర హాకీ పోటీల ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే విజయుడిని అధికారులు ఆహ్వానించారు. ఈ మేరకు ఆహ్వాన పత్రికను అందజేశారు. అక్టోబర్ 12న సాయంత్రం 5 గంటలకు ప్రారంభమయ్యే ఈ పోటీల్లో రాష్ట్రంలోని వివిధ జిల్లాల క్రీడాకారులు పాల్గొననున్నారు.

# జనసేన ఎన్నికల సమన్వయ కమిటీలో చింతూరు నేతలకు చోటు



**చింతూరు,ఏపీ స్టేట్ జోర్దార్ బ్యూరో:** రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ కోసం జనసేన పార్టీ ఏర్పాటు చేసిన ఎన్నికల సమన్వయ కమిటీలో చింతూరు మండలానికి చెందిన నలుగురు నాయకులకు చోటు లభించింది. బేడే సతీష్, తీగల రవి, తీగల కవిత, పయ్యాల నాగేశ్వరరావులను కమిటీ సభ్యులుగా నియమించారు.

ఎన్నికల్లో పార్టీ విజయానికి కార్యాచరణ రూపొందించడం, నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయం సాధించడం, క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయడంలో కమిటీ కీలకంగా వ్యవహరించనుంది. చింతూరు నాయకులకు కమిటీలో అవకాశం కల్పించడంపై జనసేన నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

# ఏజెన్సీలో యథేచ్ఛగా తెల్లరాయి తవ్వకాలు?



**చింతూరు,ఏపీ స్టేట్ జోర్దార్ బ్యూరో:** పోలవరం జిల్లా చింతూరు డివిజన్‌లోని కల్లేరు పంచాయతీ పరిధి కుయుగూరు గ్రామ సమీపంలో తెల్లరాయి తవ్వకాలు చర్చనీయాంశంగా మారాయి. భారీగా రాళ్లు తవ్వి గుట్టలుగా పోసిన దృశ్యాలు కనిపిస్తున్నాయి. ఈ తవ్వకాలకు అనుమతులు ఉన్నాయా? ప్రభుత్వానికి రాయల్టీ చెల్లిస్తున్నారా? అనే ప్రశ్నలు స్థానికంగాతలెత్తుతున్నాయి. సంబంధిత గనుల, రెవెన్యూ శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి తవ్వకాలపై స్పష్టత ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు. అనుమతులు లేకుండా తవ్వకాలు జరుగుతున్నట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకుని, ఏజెన్సీ సహజ సంపదను పరిరక్షించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# ఎంగిలిపూల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపిన దేవసాని ప్రియదర్శిని



**హుజురాబాద్,జోర్దార్ ప్రతినిది:** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే ఎంగిలిపూల బతుకమ్మ పండుగ సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గ ఆడపడు చులకు దేవసాని ప్రియదర్శిని శుభాకాంక్షలు తెలిపారు. ప్రకృతిని ఆరాధిస్తూ, పూలను పూజిస్తూ జరుపుకునే బతుకమ్మ పండుగ ప్రతి ఇంటా ఆనందాన్ని, ప్రతి కుటుంబంలో ఐక్యతను నింపాలని ఆకాంక్షించారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆమె కోరారు.

# 24 గంటలు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలి

- సబ్ స్టేషన్ ముందు బైఠాయించి నిరసన తెలిపిన బెల్లంపల్లి మండల రైతులు.



**బెల్లంపల్లి జోర్దార్ ప్రతినిధి:** బెల్లంపల్లి మండల రైతాంగానికి 24 గంటల నాణ్యమైన కరెంటు సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ, స్థానిక శివాలయం విద్యుత్ సబ్ స్టేషన్ ముందు బెల్లం పల్లి మండల వివిధ గ్రామాల రైతులు బైఠా యించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ, బెల్లంపల్లి మండలంలో నాణ్యమైన విద్యుత్ సరఫరా లేక పంటలు ఎండిపోవడంతో పాటు మోటార్లు కాలిపోయి రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వాపోయారు. ఇప్పటికైనా ప్రభుత్వం నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేయాలని, లేనిపక్షంలో రానున్న రోజుల్లో పరిస్థితుల్లో మార్పు రాకపోతే, పోరాటాన్ని ఉధృతం చేయడమే కాకుండా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని సైతం ముట్టడిస్తామని హెచ్చరించారు. విషయం తెలుసుకున్న రూరల్ పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, రైతులకు నచ్చచెప్పి నిరసన కార్యక్రమాన్ని విరమింప చేశారు.

ఈ కార్యక్రమంలో బట్వాన్పల్లి సర్పంచ్ సింగతి రాజేష్, రామగొని అశోక్ గౌడ్, రైతు సంఘం నాయకులు సింగతి రవి, బట్వాన్పల్లి, పెర్కపల్లి, దుగ్నేపల్లి గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# ఎస్ ఐ ఆర్ [సర్] ప్రక్రియను రద్దు చేయాలి

- సిఇసి జ్ఞానేశ్ కుమార్ ను పదవి నుండి వెంటనే తొలగించాలి
- ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ర్యాలీ నిరసన ప్రదర్శన




**హనుమకొండ జోర్దార్ ప్రతినిధి:** ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ హనుమకొండ మరియు వరంగల్ జిల్లాల ఆధ్వర్యంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కాళోజీ సెంటర్ నుండి హనుమకొండ కలెక్టరేట్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన ప్రదర్శన నిర్వహించడం జరిగింది.

ర్యాలీ మరియు నిరసన ప్రదర్శనలకు ముఖ్య అతిథులుగా హాజరైన యుఎస్పిసి రాష్ట్ర స్టీరింగ్ కమిటీ నాయకులు నన్నెబోయిన తిరుపతి, టి.లింగారెడ్డిలు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్య వ్యవస్థకు విఘాతం కలిగించే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను(సర్) వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఎలక్షన్ కమిషన్ లో మెజార్టీ సభ్యుల అంగీకారం లేకుండా సర్ ప్రక్రియ అమలకు ముఖ్య కారకులైన ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేష్ కుమార్ ను పదవి నుండి వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల కమిషనర్ల నియామకాన్ని ఏకపక్షం చేస్తూ 2023లో చేసిన చట్టాన్ని రద్దు చేయాలని కోరారు. దేశంలో ఉన్న ప్రతి పౌరునికి రాజ్యాంగ నిబంధనల మేరకు ఓటు హక్కు కల్పించాలన్నారు. సర్ ప్రక్రియ ద్వారా 13 కోట్ల పౌరుల ఓట్లు తొలగించడం ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు లాంటిదని అన్నారు. మరణించిన ఓటర్లను, డబుల్ ఓట్లను తొలగించడంలో ఎవరికీ అభ్యంతరం లేదన్నారు. కాని బతికున్న వారిని వివిధ అసంబద్ధ కారణాలతో ఓటుహక్కును నిరాకరించడాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. ఓటర్లు పాలకులను ఎన్నుకునే స్థితి నుండి పాలకులే తమకు అనుకూలురైన వారిని ఓటర్లుగా ఎంపిక చేసుకునే దుస్థితి వచ్చిందన్నారు దేశంలో ఓటు ఉన్నవారు, ఓటు లేనివారు అని రెండు రకాల పౌరులను సర్ ప్రక్రియ తయారు చేస్తుందన్నారు. ఎలక్షన్ కమిషన్ దురాగతాలను ఎండగడుతూ విద్యార్థులు, యువత నిర్వహిస్తున్న ఉద్యమాలను కేంద్ర ప్రభుత్వం అణిచివేయడం అప్రజాస్వామిక చర్య అన్నారు. సర్ ప్రక్రియ రద్దు అయ్యే వరకు ప్రజలు ఐక్యతతో ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

ఈ ర్యాలీ నిరసన ప్రదర్శనలో అధ్యాపకజ్వాల ప్రధాన సంపాదకులు డాక్టర్ ఎం. గంగాధర్, టిపిటిఎఫ్, డిటిఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు రావుల రమేష్, అటుకుల శ్రీనివాస్ రెడ్డి, డిటిఎఫ్ సీనియర్ సభ్యులు నోముల శ్రీనివాస్ రెడ్డి, హనుమకొండ మరియు వరంగల్ జిల్లాల యూఎస్పిసి నాయకులు పెండెం రాజు ,గాదరి ఉప్పలయ్య, కట్కూరి శ్రీనివాస్, ఈ.కుమారస్వామి, ఎ.గోవిందరావు, సి.హెచ్ లక్ష్మయ్య ,సృజన కుమార్, ములుగు, భూపాల పల్లి జిల్లా నాయకులు జి.ఆదిరెడ్డి, టి.సుదర్శనం,కె. నరసింహులు, కె. దేవదాస్,సి.హెచ్.శ్రీలత, ఎ.సత్యమ్మ, ఎస్.అనిత, ఎస్.సుమ, ఆర్.రామ్ రెడ్డి, ఎ.మల్లయ్య, జి.రమేష్ , ఉస్మాన్,చందర్ నాయక్,ఎ. ఆనందాచారి, చంద్రమౌళి, హరిశంకర్, వీరభద్రం, టి.రఘువీర్, కె.సమ్మిరెడ్డి,ఉమా శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# "సర్ " ప్రక్రియలో జరుగుతున్న అక్రమాలను అరికట్టాలి




- ఎమ్మెల్యే ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.

**బెల్లంపల్లి జోర్దార్ ప్రతినిధి:** కేంద్ర ప్రభుత్వం చేపట్టిన" సర్" ప్రక్రియలో జరుగుతున్న అక్రమాలను అరికట్టాలని, దానికి బాధ్యులైన ప్రధాన ఎన్నికల అధికారి జ్ఞనేష్ కుమారను పదవి నుండి తప్పించాలని, బెల్లంపల్లి పట్టణంలో ఎమ్మెల్యే గడ్డం వినోద్, ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం స్థానిక అంబేద్కర్ చౌరస్తా నుండి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే వినోద్ మాట్లాడుతూ, ఎన్నికల అధికారిగా కొనసాగుతున్న జ్ఞానేశ్ కుమార్ బిజెపి పార్టీకి కొమ్ముకాస్తున్నారని వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బెల్లంపల్లి ప్రజలు వారి ఓటు హక్కును కాపాడుకోవాలని, సర్ ప్రక్రియతో ఓట్లను లేకుండా చేసి కేంద్రంలో, రాష్ట్రంలో, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకుండా బిజెపి పార్టీ ప్రయత్నిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు పిన్నింటి రఘునాథరెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ దావా స్వాతి రమేష్ బాబు, చిలుముల శంకర్, పట్టణ పార్టీ అధ్యక్షులు బండి ప్రభాకర్ యాదవ్, మున్సిపల్ కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# టీసీల కోసం విద్యార్థుల ఇక్కట్లు

- ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలతో ఉన్నత విద్యకు ఆటంకం

**జోగులాంబ గద్వాల,జోర్దార్ ప్రతినిధి:** 2026--27 విద్యా సంవత్సరంలో ఉన్నత విద్యలో ప్రవేశాలు పొందాలనుకుంటున్న విద్యార్థులు టీసీల కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల కాకపోవడంతో కొన్ని ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు టీసీలు ఇవ్వకుండా కస్టోడియం సర్టిఫికెట్లు అందిస్తున్నాయని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఇతర కళాశాలల్లో ప్రవేశాలు పొందడం కష్టంగా మారిందని, విద్యా సంవత్సరం వృథా అయ్యే ప్రమాదం ఉందని ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం వెంటనే బకాయిల సమస్యను పరిష్కరించి, విద్యార్థులకు ఎలాంటి ఆటంకాలు లేకుండా టీసీలు అందేలా చర్యలు తీసు కోవాలని కోరుతున్నారు.

# గట్టుసింగారంలో కబ్జా కోరల్లో అసైన్డ్ భూములు

- రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యంపై స్థానికుల ఆగ్రహం..

**(పెద్దపల్లి, జోర్దర్ ప్రతినిధి):** పెద్దపల్లి మండల పరిధిలోని గట్టుసింగారం గ్రామంలోని విలువైన ప్రభుత్వ అసైన్డ్ భూములు, చెరువు శిఖం పోరంబోకు స్థలాలు కబ్జాదారుల చేతుల్లోకి వెళుతున్నాయనే ఆరోపణలు స్థానికంగా తీవ్ర కలకలం రేపుతున్నాయి. నిరుపేదల జీవనోపాధి కోసం ప్రభుత్వం గతంలో కేటాయించిన లావణి పట్టా (అసైన్డ్) భూములను, కొందరు రాజకీయ బలం ఉన్న వ్యక్తులు, రియల్టర్లు అక్రమ పద్ధతుల్లో ఆక్రమిస్తున్నట్లు పెద్ద ఎత్తున ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. కళ్లముందే కోట్ల రూపాయల విలువైన సర్కారు భూములు కబ్జాకు గురవుతున్నా, రెవెన్యూ యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని చుట్టూ పక్కల గ్రామస్థులు, ప్రజాసంఘాల నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అక్రమ దందా సాగుతోందిలా.. గట్టుసింగారం పరిధిలో ఉన్న అసైన్డ్ భూములను సాగు చేసుకుంటున్న నిరుపేద రైతులను భయభ్రాంతులకు గురిచేసి, తక్కువ ధరలకే వాటిని దక్కించుకుంటున్నట్లు సమాచారం. చట్టప్రకారం అసైన్డ్ భూముల విక్రయాలు పూర్తిగా నిషిద్ధం అయినప్పటికీ, పక్కనే ఉన్న ప్రైవేట్ పట్టా భూముల సర్వే నంబర్ల నకిలీ రికార్డులను సృష్టించి ఈ అక్రమ దందాకు తెరలేపినట్లు ఆరోపణలు వస్తున్నాయి. కొన్నిచోట్ల చెరువు రక్షణ గోడలను, శిఖం భూములను సైతం మట్టితో పూడ్చేసి ప్లాట్లుగా మార్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు స్థానికులు చెబుతున్నారు.

# అనంతసాగర్‌లో ఎంగిలి పూల బతుకమ్మ వేడుకలు



- తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా బతుకమ్మ పండుగ

**హాసన్‌పర్తి,జోర్దార్ ప్రతినిధి:** హాసన్‌పర్తి మండలం అనంతసాగర్ గ్రామంలో సర్పంచ్ రామంచ వెన్నెల దయాకర్ ఆధ్వర్యంలో ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పండుగ తొలి రోజు సందర్భంగా మహిళలు,యువతులు రంగురంగుల వస్త్రాలు ధరించి వివిధ రకాల పూలతో బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో సందడి చేశారు.

ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ప్రతి ఒక్క రూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని అన్నా రు. వేడుకలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు తెలిపా రు. గ్రామ పెద్దలు,యువకులు పాల్గొని బతుకమ్మ పాటలను ఆస్వాదించడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

# జిల్లా కలెక్టరేట్‌లో పడకేసిన పాలన

- కలెక్టర్‌ను తప్పుదోవ పట్టిస్తున్న ఏవో, సూపరింటెండెంట్లు..
- 'సి' 'ఈ' సెక్షన్ల లోనే అత్యధికంగా కోర్టు, లోకాయుక్త కేసులు!
- జిల్లా కలెక్టరేట్‌లో పాలన పూర్తిగా పడకేసింది. ప్రజా సమస్యల పరిష్కారానికి నిలయంగా మారాల్సిన కలెక్టరేట్ కార్యాలయం, ప్రస్తుతం ఫైళ్ల పెండింగ్‌కు కేరాఫ్ అడ్రస్‌గా మారింది.
- క్షేత్రస్థాయి నుంచి వచ్చే అర్జీలను సకాలంలో పరిష్కరించడంలో వివిధ సెక్షన్ల అధికారులు, సిబ్బంది ఘోరంగా విఫలమవుతున్నారు.
- కలెక్టర్‌కు తప్పుడు సమాచారం

**(పెద్దపల్లి జోర్దార్ )** కలెక్టరేట్‌లోని అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (ఏవో)తో పాటు వివిధ సెక్షన్ల సూపరింటెండెంట్లు సమన్వయ లోపంతో వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ప్రతి సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్‌కు వాస్తవాలను దాచిపెడుతూ, తప్పుడు నివేదికలతో ఆయన్ను తప్పుదోవ పట్టిస్తున్నట్లు తెలుస్తోంది. క్లిష్టమైన సమస్యలు, కోర్టు కేసులు, వినతులకు సంబంధించిన ఫైళ్లను టేబుళ్లపైనే నెలల తరబడి మూలన పారేస్తూ, కలెక్టర్ అడిగినప్పుడు మాత్రం 'పరిశీలనలో ఉంది' అంటూ కాలయాపన చేస్తున్నారు.'సి' సెక్షన్‌లోనే అత్యధికంగా కోర్టు, లోకాయుక్త కేసులుకలెక్టరేట్ లోని అన్ని విభాగాల కంటే ముఖ్యంగా లా అండ్ ఆర్డర్, కోర్టు వ్యవహారాలను చూసే 'సి' 'ఈ' సెక్షన్‌లో అత్యధికంగా ఫైళ్లు పెండింగ్‌లో ఉన్నట్లు సమాచారం.

**కోర్టు ధిక్కరణ కేసులు:**

వివిధ ప్రభుత్వ శాఖలపై హైకోర్టులో నడుస్తున్న కేసులు, లోకాయుక్తకు వెళ్లిన ఫిర్యాదులపై సకాలంలో కౌంటర్ అఫిడవిట్లు దాఖలు చేయకపోవడంతో సమస్య మరింత జటిలంగా మారుతోంది. 'సి' సెక్షన్ అధికారుల అలసత్వం వల్ల పలు కేసుల్లో కోర్టు ధిక్కరణ చర్యలు తీసుకునే వరకు పరిస్థితి వెళ్తోంది.

**లోకాయుక్త ఆదేశాల బేఖాతరు:**

ప్రజా సమస్యలు మరియు అధికారుల అవినీతిపై లోకాయుక్త ఇచ్చిన ఆదేశాలకు సకాలంలో నివేదికలు పంపకుండా ఈ సెక్షన్ అధికారులు తొక్కి పెడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

**బాధితుల అవస్థలు:**

న్యాయం కోసం కోర్టులను, లోకాయుక్తను ఆశ్రయించిన బాధితులు, అక్కడి నుంచి ఆదేశాలు వచ్చినా కలెక్టరేట్ 'సి' సెక్షన్ నుంచి ఫైలు కదలకపోవడంతో కార్యాలయం చుట్టూ తిరగలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

**ఏవో పర్యవేక్షణ లోపం:** అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (ఏవో) పర్యవేక్షణ లోపం వల్లే సి సెక్షన్ సూపరింటెండెంట్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ, తీవ్రమైన కోర్టు కేసుల ఫైళ్లను కూడా పక్కన పెడుతున్నారనే విమర్శలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి.

చర్యలు తీసుకు నేనా? న్యాయపరమైన అంశాలు, లోకాయుక్త కేసు లను డీల్ చేయాల్సిన 'సి' సెక్షనే ఇలా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి, తప్పుడు సమాచారం ఇస్తున్న ఏవో, సి మరియు ఈ సెక్షన్ సూపరింటెండెంట్ల పై కఠిన చర్యలు తీసుకోవాలని, పెండింగ్ కోర్టు, లోకాయుక్త కేసుల ఫైళ్లను త్వరితగతిన క్లియర్ చేయాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

# ఉమ్మడి ఆదిలాబాద్‌లో జోరుగా గంజాయి సాగు!

- ఆసిఫాబాద్‌లో రెండు ఘటనలు.. ఆదిలాబాద్‌లో మరో ఘటన
- గంజాయి సాగు చేస్తున్న రైతులకు రైతు భరోసా అందుతోందా?
- నిధుల నిలిపివేతపై వ్యవసాయ శాఖ నుంచి స్పష్టత ఏది?
- సీఎం రేవంత్ రెడ్డి జర దేఖో!

**(జోర్దార్ హైదరాబాద్ క్రైమ్ బ్యూరో)ఆదిలాబాద్:** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో గంజాయి సాగు ఘటనలు కలకలం రేపుతున్నాయి.

సాధారణ పంటల మధ్య అంతర పంటగా గంజాయిని సాగు చేస్తూ పోలీసులకు పట్టుబడుతున్న ఘటనలు అక్రమ సాగు తీరుపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. మరోవైపు నిషేధిత పంటల సాగుకు పాల్పడు తున్న రైతులకు ప్రభుత్వం అందించే రైతు భరోసా పెట్టుబడి సాయం కొనసాగుతోందా?

అలాంటి భూములకు నిధుల నిలిపివేతపై ఎలాంటి నిబంధనలు అమల్లో ఉన్నాయి? అనే అంశాలపై స్పష్టత అవసరమవుతోంది.

**ఆసిఫాబాద్‌లో వరుస ఘటనలు**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో ఇటీవల గంజాయి సాగుకు సంబంధించిన రెండు ఘటనలు వెలుగులోకి వచ్చాయి. సెప్టెంబర్ 6న సిర్పూర్ (యు) మండలంలోని రెండు గ్రామాల్లో తనిఖీలు నిర్వహించిన పోలీసులు 460 గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. సెప్టెంబర్ 15న నార్నూర్ మండలం నాగోల్కొండ గ్రామంలో పత్తి పొలంలో అంతర పంటగా సాగు చేస్తున్న 1,245 గంజాయి మొక్కలను పోలీసులు స్వాధీనం చేసుకున్నరు.

**ఆదిలాబాద్‌లోనూ వెలుగులోకి..**

ఆదిలాబాద్ జిల్లాలోని పొటంలొద్ది గ్రామ శివారులో వ్యవసాయ భూముల్లో సాగు చేస్తున్న 385 గంజాయి మొక్కలను పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. రెండు వేర్వేరు పొలాల్లో మొక్కలను గుర్తించి కేసులు నమోదు చేసినట్లు తెలుస్తోంది.

ఈ ఘటనలు సాధారణ పంటల మధ్య గంజాయి సాగు జరుగుతున్న తీరుపై ఆందోళన కలిగిస్తున్నాయి. అయితే ఈ కేసుల ఆధారంగా మాత్రమే జిల్లా అంతటా గంజాయి సాగు విస్తృతంగా జరుగుతోందని నిర్ధారించలేం.

**గంజాయి సాగుదారులకు రైతు భరోసా అందుతోందా?**

ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సాయం అందించేందుకు రైతు భరోసా పథకాన్ని అమలు చేస్తోంది. అయితే గంజాయి సాగు కేసుల్లో పట్టుబడిన రైతుల భూములకు ఈ పథకం కింద నిధులు విడుదలయ్యాయా? విడుదలైతే ఎంత మొత్తం చెల్లించారు? అనే ప్రశ్నలకు సమాధానాలు రావాల్సి ఉంది.

గంజాయి సాగు చేస్తున్న భూములకు రైతు భరోసా నిధులు అందుతున్నాయనే ఆరోపణకు నిర్దిష్ట ఆధారాలు అవసరం. అలాగే అలాంటి భూములకు నిధుల నిలిపివేతకు సంబంధించి ఆదేశాలు లేవని చెబుతున్న వ్యవసాయ శాఖ వైఖరిపై అధికారిక వివరణ రావాల్సి ఉంది.

**శాఖల మధ్య సమన్వయం ఏది?**

గంజాయి సాగును గుర్తించి కేసులు నమోదు చేస్తున్న పోలీసు శాఖ, రైతు భరోసా పథకాన్ని అమలు చేస్తున్న వ్యవసాయ శాఖల మధ్య సమాచార మార్పిడి ఎంత సమర్థవంతంగా జరుగుతోంది? గంజాయి సాగు కేసుల్లో గుర్తించిన భూముల వివరాలను వ్యవసాయ శాఖ పరిశీలిస్తోందా? నిధుల పంపిణీలో పథకం నిబంధనలు ఎలా వర్తిస్తున్నాయి? అనే అంశాలపై సమగ్ర పరిశీలన అవసరం.

పోలీసులు గుర్తించిన భూముల వివరాలను వ్యవసాయ, రెవెన్యూ శాఖలు ధ్రువీకరించి, వర్తించే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటే సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత పెరుగుతుంది.

**సీఎం రేవంత్ రెడ్డి జర దేఖో!**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో వెలుగుచూస్తున్న గంజాయి సాగు ఘటనలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. గంజాయి సాగు కేసుల్లో గుర్తించిన భూములకు రైతు భరోసా అందిందా లేదా అనే అంశాన్ని పరిశీలించి, వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలి. నిబంధనల ఉల్లంఘనలు నిర్ధారణ అయితే బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలి.

గంజాయి సాగుపై పోలీసుల దాడులు ఒకవైపు.. రైతు భరోసా నిధుల పంపిణీపై సందేహాలు మరోవైపు. ఈ రెండు అంశాలపై సంబంధిత శాఖలు స్పష్టత ఇచ్చి, క్షేత్రస్థాయిలో ఏం జరుగుతోందో వెల్లడించాల్సిన సమయం ఆసన్నమైంది.

# బీసీ సంక్షేమ శాఖ ప్రమోషన్లపై కలకలం!

- విచారణల్లో ఉన్న అధికారులకూ పదోన్నతులా?
- పోస్టింగులపై 'సీటుకో రేటు' ఆరోపణలు.. పూర్తిస్థాయి విచారణకు ఉద్యోగ సంఘాల డిమాండ్

**(జోర్దార్, హైదరాబాద్)**బీసీ సంక్షేమ శాఖలో ఇటీవల చేపట్టిన ఉన్నతస్థాయి పదోన్నతుల వ్యవహారం వివాదాస్పదంగా మారింది. ప్రమోషన్ల ప్రక్రియలో నిబంధనలు పాటించలేదని, గతంలో విచారణలు ఎదుర్కొంటున్న కొందరు అధికారులకు సైతం పదోన్నతులు కల్పించారని ఉద్యోగ వర్గాలు ఆరోపిస్తున్నాయి. అంతేకాకుండా కీలక పోస్టులకు పోస్టింగులు ఇచ్చే విషయంలో 'సీటుకో రేటు' అంటూ ఆరోపణలు వినిపిస్తున్నాయని పేర్కొంటున్నాయి. ఈ వ్యవహారంపై ప్రభుత్వం తక్షణం జోక్యం చేసుకుని పూర్తిస్థాయి విచారణ చేపట్టాలని ఉద్యోగ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

**ఆరు డీడీ పోస్టులు ఖాళీ**

బీసీ సంక్షేమ శాఖలో ప్రస్తుతం ఆరు డిప్యూటీ డైరెక్టర్ (డీడీ) పోస్టులు ఖాళీగా ఉన్నట్లు సమాచారం. హనుమకొండ, కరీంనగర్, వెలుగొండ తదితర ప్రాంతాలతోపాటు గురుకుల సొసైటీలో డిప్యూటీ సెక్రటరీ పోస్టులు రెండు, బీసీ కార్పొరేషన్‌లో జనరల్ మేనేజర్ (జీఎం) పోస్టు ఖాళీగా ఉన్నట్లు ఉద్యోగవర్గాలు చెబుతున్నాయి. వీటి భర్తీకి సంబంధించి ఇటీవల డిపార్ట్‌మెంటల్ ప్రమోషన్ కమిటీ (డీపీసీ) సమావేశం నిర్వహించినట్లు తెలుస్తోంది.

**విచారణలు కొనసాగుతుండగానే ప్రమోషన్లా?**

ప్రమోషన్లకు ఎంపికైన కొందరు అధికారులపై గతంలోనే వివిధ అంశాల్లో విచారణలు కొనసాగుతున్నాయని ఉద్యోగవర్గాలు ఆరోపిస్తున్నాయి. ముఖ్యంగా ఒక అధికారికి ఎస్సీ కుల ధ్రువీకరణకు సంబంధించిన అంశంపై గతంలో విచారణ కొనసాగుతుండగా, ఆ వ్యవహారం పూర్తి కాకముందే పదోన్నతి కల్పించారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. సంబంధిత విచారణ నివేదికలు, అధికారిక ఫైల్ నోటింగ్స్‌ను పూర్తిగా పరిశీలించకుండా నిర్ణయం తీసుకున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

మరో అధికారిపై పరిపాలనా వ్యవహారాలు, ప్రోటోకాల్, విధులకు గైర్హాజరు తదితర అంశాలకు సంబంధించి క్రమశిక్షణా చర్యలు, విచారణలు ఉన్నప్పటికీ వాటిని పరిగణనలోకి తీసుకోకుండా ప్రమోషన్ ఇచ్చారనే ఆరోపణలు ఉన్నాయి.

**ఆడిట్ నివేదికలపై ప్రశ్నలు**

హాస్టళ్ల నిర్వహణ, విద్యార్థుల చెల్లింపులు, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది వేతనాలు, విదేశీ విద్యా పథకం తదితర అంశాల్లో అవకతవకలకు సంబంధించిన ఫిర్యాదులు, ఆడిట్ నివేదికలు ఉన్నాయని ఉద్యోగవర్గాలు చెబుతున్నాయి. ఆయా అంశాలపై పూర్తి స్థాయి విచారణ, నివేదికలు వెలువడకముందే కొందరికి పదోన్నతులు కల్పించడంపై వారు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.

**పోస్టింగులపైనా అనుమానాలు**

పదోన్నతులతోపాటు కీలక పోస్టింగుల విషయంలోనూ ముందుగానే పేర్లు ఖరారయ్యాయని, కొందరి కోసం కార్యాలయాల్లో చాంబర్లు సైతం సిద్ధం చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. బీసీ కార్పొరేషన్‌లోని జనరల్ మేనేజర్ పోస్టుకు ఒకరిని ముందుగానే ఎంపిక చేశారని ఉద్యోగవర్గాలు పేర్కొంటున్నాయి. పోస్టింగ్ ఉత్తర్వులు వెలువడకముందే కొందరు అధికారుల పేర్లు బహిరంగంగా చర్చకు రావడం అనుమానాలకు తావిస్తోందని వారు అంటున్నారు.

**మంత్రి పేషీకి చేరిన ఫైల్**

ప్రమోషన్లు, పోస్టింగులకు సంబంధించిన ఫైల్ ప్రస్తుతం బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పేషీకి చేరినట్లు ఉద్యోగవర్గాల్లో ప్రచారం జరుగుతోంది. త్వరలో ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉందనే సమాచారం నేపథ్యంలో ఉద్యోగుల్లో మరింత ఆందోళన వ్యక్తమవుతోంది.

**ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి**

ప్రమోషన్లు పొందిన అధికారులపై గతంలో నమోదైన విచారణలు ఏమయ్యాయి? వాటిపై తీసుకున్న చర్యలేమిటి? విదేశీ విద్య, హాస్టళ్ల నిర్వహణ, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది వేతనాలకు సంబంధించి ఆడిట్ నివేదికల్లో ఏం పేర్కొన్నారు? విచారణలు, ఫిర్యాదులు పెండింగ్‌లో ఉండగానే కీలక బాధ్యతలు అప్పగించడానికి కారణమేంటి? అనే ప్రశ్నలను ఉద్యోగవర్గాలు లేవనెత్తుతున్నాయి.

ఈ ఆరోపణలపై బీసీ సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు అధికారికంగా స్పందించి వాస్తవాలను వెల్లడించాలని ఉద్యోగ సంఘాలు కోరుతున్నాయి.

పూర్తి స్థాయి విచారణ పూర్తయ్యే వరకు సంబంధిత పోస్టింగులను నిలిపివేయాలని డిమాండ్ చేస్తున్నాయి.

# రైతుకే మిస్టరీగా మారిన ఫార్మర్ రిజిస్ట్రీ..!

- స్వీయ నమోదుకు అవకాశం కల్పించని వ్యవసాయ శాఖ
- రైతుల్లో ఆందోళన

**జోర్దార్ హైదరాబాద్,అగ్రికల్చర్ బ్యూరో చీఫ్:** రైతుల సంక్షేమం కోసం తీసుకొచ్చిన ఫార్మర్ రిజిస్ట్రీ ప్రక్రియ రైతులకే కొత్త తలనొప్పిగా మారుతోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. తమ వివరాలను నమోదు చేయించుకునేందుకు రైతులు మీ-సేవా కేంద్రాలు, కామన్ సర్వీస్ సెంటర్లు (సీఎస్సీలు), ఏఈవో కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోందని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రైతుల కోసం రూపొందించిన రిజిస్ట్రీ ప్రక్రియను మరింత సులభతరం చేయాల్సిన సమయంలో.. రైతు తన మొబైల్ నుంచే స్వయంగా వివరాలను నమోదు చేసుకునే అవకాశం ఎందుకు కల్పించడం లేదనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇప్పటికే గడువు సమీపిస్తుండటంతో రైతుల్లో మరింత ఆందోళన నెలకొంటోంది.

**సోమవారం మొరాయించిన సర్వర్**

ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు కోసం కేంద్రాలు, కార్యాలయాలకు వెళ్లిన రైతులకు సర్వర్ సమస్యలు సైతం ఇబ్బందులు కలిగిస్తున్నాయని తెలుస్తోంది. సోమవారం సర్వర్ మొరాయించడంతో పలుచోట్ల నమోదు ప్రక్రియ నిలిచిపోయిందని రైతులు చెబుతున్నారు. దీంతో గంటల తరబడి వేచి చూసినా పని పూర్తికాక నిరాశతో వెనుదిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందని వారు వాపోతున్నారు.

**కేంద్ర నిధులపైనే దృష్టా?**

రైతుల సమస్యలను పరిష్కరించి నమోదు ప్రక్రియను సులభతరం చేయాల్సిన అధికార యంత్రాంగం.. కేంద్రం నుంచి వచ్చే నిధులు, ప్రోత్సాహకాలపైనే దృష్టి సారిస్తోందనే విమర్శలు రైతుల నుంచి వినిపిస్తున్నాయి. అయితే, ఈ ఆరోపణలపై సంబంధిత అధికారుల వివరణ వెలువడాల్సి ఉంది.

**పథకాలన్నింటికీ కీలకమే!**

ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదయ్యే వివరాలు భవిష్యత్తులో పలు వ్యవసాయ సేవలు, సంక్షేమ పథకాలతో అనుసంధానం కానున్న నేపథ్యంలో..

అర్హత కలిగిన ప్రతి రైతు తన వివరాలు సక్రమంగా నమోదయ్యాయో లేదో తెలుసుకోవాల్సిన అవసరం ఉంది.

పంట కొనుగోళ్లు, ఎరువుల సరఫరా, పంట రుణాలు, పీఎం-కిసాన్ తదితర సేవలు, పథకాల అమలులో రైతుల వివరాలు కీలకంగా మారనున్న నేపథ్యంలో.. ఫార్మర్ రిజిస్ట్రీపై రైతులకు పూర్తి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని రైతులు చెబుతున్నారు.

**రైతుల ఇక్కట్లపై ప్రశ్నిస్తే.. స్పందనేదీ?**

ఫార్మర్ రిజిస్ట్రీ నమోదు సందర్భంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై వివరణ కోరేందుకు ప్రయత్నించిన సమయంలో సంబంధిత అధికారుల నుంచి స్పందన రాకపోవడం చర్చనీయాంశంగా మారింది.

రైతుల ఇబ్బందులపై అధికారిక వివరణ వస్తే మరిన్ని అంశాలు స్పష్టమ య్యే అవకాశం ఉంది.

**ఇంటి నుంచే సేవలు అందించాలంటున్న రైతులు**

రైతు కోసం తీసుకొచ్చిన వ్యవస్థలో రైతే ఇబ్బందులు పడుతున్న పరిస్థితి మారాలని రైతులు కోరుతున్నారు. కార్యాలయాల చుట్టూ తిప్పే విధానానికి బదులుగా..

రైతు ఇంటి నుంచే ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేసుకునేలా ప్రక్రియను సుల భతరం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. సర్వర్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు, స్వీయ నమోదుకు అవకాశం కల్పించాలని కోరుతున్నారు.

# జోర్దార్ గ్రౌండ్ రిపోర్ట్

## వ్యవసాయ శాఖలో ఏఈవోలపై అంతులేని వివక్ష!

- ఇ.ఎల్ కు కలెక్టర్ ..
- 6,12 సం.ఇంక్రిమెంట్ కు డైరెక్టర్..

మంత్రి, ముఖ్య మంత్రి జర దేకో....

**(జోర్దార్ హైదరాబాద్ అగ్రికల్చర్ బ్యూరో చీఫ్)** వ్యవసాయ శాఖలో ఏఈవోల పట్ల ఉన్నతాధికారుల వివక్ష రోజురోజుకూ తీవ్రమవుతోంది. గత డైరెక్టర్, ఏపీసీ విధించిన పాత కొర్రీలనే నేటికీ అమలు చేస్తున్నారు. ప్రత్యేక యాప్ హాజరు, కలెక్టర్ ద్వారా ఈఎల్ మంజూరు, వేర్వేరు ట్రెజరీ వేతన బిల్లులతో తీవ్ర ఇబ్బందులు పెడుతున్నారు. ఇంక్రిమెంట్లు, సెలవులకు రాష్ట్ర స్థాయి డైరెక్టర్ అనుమతి తప్పనిసరి చేశారు. వందలాది వినతిపత్రాలు ఇచ్చినా సమస్యలు పరిష్కరించడం లేదని ఏఈవోలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**వెన్నెముకలాంటి సిబ్బందిపై వింత ఆంక్షలు**

వ్యవసాయ రంగానికి క్షేత్రస్థాయిలో అసలైన చోదకశక్తిగా వ్యవహరించే విస్తరణ అధికారులు (ఏఈవోలు) సొంత విభాగంలోనే తీవ్ర వివక్షను ఎదుర్కొంటున్నారు. పంట నమోదు, ఎరువుల సమన్వయం మొదలుకొని రైతు భరోసా, ప్రభుత్వ రాయితీ పథకాల అమలు వరకు ప్రతి బాధ్యతనూ మోస్తున్నది వీరే. అయినప్పటికీ ఏవో, ఏడీఏ, డీఏవో నుంచి రాష్ట్ర స్థాయి డైరెక్టర్ వరకు వీరిని చిన్నచూపు చూస్తున్నారన్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. మిగతా కేడర్ల మధ్య నడిచే అంతర్గత సర్దుబాట్లు, ఆర్థిక లావాదేవీల బంధం ఏఈవోల వద్ద లేకపోవడమే ఈ నిర్లక్ష్యానికి కారణమని క్షేత్రస్థాయి సిబ్బంది ఆరోపిస్తున్నారు.

**గత పాలన నాటి కొర్రీల కొనసాగింపు**

గతంలో డైరెక్టర్, వ్యవసాయ సెక్రటరీ (ఏపీసీ)గా బాధ్యతలు నిర్వర్తించిన ఓ అధికారి రూపొందించిన కఠిన నిబంధనలను ప్రస్తుత ఉన్నతాధికారులు సైతం యథాతథంగా కొనసాగిస్తున్నారు. శాఖలోని ఏ ఒక్క కేడర్‌కూ లేని ప్రత్యేక మొబైల్ యాప్ ఆధారిత హాజరు విధానాన్ని కేవలం ఏఈవోలపైనే బలవంతంగా రుద్దుతున్నారు. నెట్‌వర్క్ లేని మారుమూల గ్రామాలు, రైతు వేదికలు, క్షేత్ర సందర్శనల వేళ ఈ యాప్ ద్వారా రోజూ హాజరు నమోదు చేయాల్సి రావడం ఉద్యోగులకు తీవ్ర మానసిక ఒత్తిడిని కలిగిస్తోంది.

**పరిపాలన, వేతనాల చెల్లింపుల్లో తీవ్ర అంతరం**

ఉద్యోగ నియామకం ఒకే తరహాలో జరిగినా సేవా నిబంధనల్లో మాత్రం స్పష్టమైన వ్యత్యాసం చూపిస్తున్నారు. ఆరు, పన్నెండేళ్ల ప్రత్యేక ఇంక్రిమెంట్లు, మహిళా ఉద్యోగుల మాతృత్వ సెలవులు, సాధారణ సర్వీస్ ఫైళ్లను ఇతర అధికారులకు జిల్లా పరిధిలోనే పరిష్కరిస్తుండగా, ఏఈవోల విషయానికి వచ్చేసరికి రాష్ట్ర స్థాయి డైరెక్టర్ మాత్రమే ఆమోదించాలనే షరతు పెట్టారు. ఆర్జిత సెలవుల (ఈఎల్) మంజూరు కోసం సైతం ఫైళ్లను కలెక్టరేట్‌కు పంపాల్సి వస్తోంది. చివరికి నెలవారీ వేతనాల బిల్లులను కూడా సాధారణ పద్ధతిలో కాకుండా వేర్వేరు బిల్లులుగా రూపొందించి ట్రెజరీకి పంపే విచిత్ర విధానాన్ని ఏఈవోలపైనే ప్రయోగిస్తున్నారు.

**వినతులు ఇచ్చినా ఫలితం శూన్యం**

ఈ వివక్షాపూరిత విధానాలపై రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విస్తరణ అధికారులు ఇప్పటికే ఉన్నతాధికారులకు, ప్రభుత్వానికి వందలాది వినతిపత్రాలు సమర్పించారు. అయినా ఇప్పటివరకు ఎలాంటి సానుకూల నిర్ణయం తీసుకోకపోగా నిర్లక్ష్య ధోరణినే కనబరుస్తున్నారని ఉద్యోగులు వాపోతున్నారు. తమపై విధించిన ప్రత్యేక హాజరు యాప్‌ను రద్దు చేసి, సెలవులు, ఇంక్రిమెంట్లు, ట్రెజరీ బిల్లుల సమర్పణలో ఇతర అధికారులతో సమానంగా వెసులుబాటు కల్పించాలని ఏఈవోలు మొర పెట్టుకుంటూన్నారు

# 15 ఏండ్లుగా 'సమగ్ర' అన్యాయం

- 26,041 మంది కాంట్రాక్టు ఉద్యోగులకు కరువైన భవిష్యనిధి భద్రత!
- చట్టాలున్నా అమలుకాని ఈపీఎఫ్ (జ్యూఖీ) ప్రయోజనాలు
- దశాబ్దన్నర కాలంగా సామాజిక భద్రతకు నోచుకోని వైనం
- వయసు పైబడి రిటైర్ అవుతున్నా ఖాళీ చేతులే దిక్కు
- ప్రభుత్వాలు మారుతున్నా మారని ఉద్యోగుల తలరాతలు

**హైదరాబాద్ (జోర్దార్ ప్రతినిధి):**దేశంలో విద్యావ్యవస్థ బలోపేతానికి, ప్రభుత్వ పాఠశాలల ప్రగతికి అహర్నిశలూ శ్రమిస్తున్న సమగ్ర శిక్షా కాంట్రాక్ట్ ఉద్యోగుల జీవితాలు చీకట్లోనే మగ్గుతున్నాయి. గత 15 సంవత్సరాలుగా విధుల్లో కొనసాగుతున్న 26,041 మంది కాంట్రాక్టు ఉద్యోగులకు చట్టబద్ధంగా దక్కాల్సిన ఎంప్లాయ్ ప్రావిడెంట్ ఫండ్ (జ్యూఖీ) సౌకర్యం నేటికీ అమలు కాకపోవడం వారి పట్ల జరుగుతున్న ఘోర అన్యాయానికి అద్దం పడుతోంది. సమాన పనికి సమాన వేతనం దేవుడెరుగు, కనీసం పదవీ విరమణ తర్వాత జీవితానికి భరోసానిచ్చే పీఎఫ్ కూడా లేకపోవడంతో వేలాది మంది ఉద్యోగుల కుటుంబాలు సామాజిక, ఆర్థిక భద్రత లేక తీవ్ర ఆందోళన చెందుతున్నాయి.

**చట్టం ఏం చెబుతోంది ? పాలకులు ఏం చేస్తున్నారు?**

కేంద్ర ప్రభుత్వ 'ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ (జ్యూఖీ) చట్టం, 1952' ప్రకారం 20 మంది కంటే ఎక్కువ సిబ్బంది ఉన్న ఏ ప్రభుత్వ, ప్రైవేట్ లేదా కాంట్రాక్ట్ సంస్థలోనైనా ఉద్యోగులకు పీఎఫ్ సదుపాయం కల్పించడం తప్పనిసరి. సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు సైతం కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు పీఎఫ్ హక్కులను నిరాకరించకూడదని స్పష్టమైన తీర్పులు ఇచ్చింది. కానీ, ప్రభుత్వ విద్యాశాఖ పరిధిలోనే నడుస్తున్న సమగ్ర శిక్షా విభాగంలో మాత్రం ఈ చట్టాలు తుంగలో తొక్కబడుతున్నాయి. కేజీబీవీ (ఖ+దీఎ) ఉపాధ్యాయులు, సీఆర్‌పీలు (జఞా), పార్ట్ టైమ్ ఇన్‌స్ట్రక్టర్లు, ఎంఐఎస్ కో-ఆర్డినేటర్లు మరియు కార్యాలయ సిబ్బందితో కలిపి మొత్తం 26,041 మంది ఉద్యోగులు దశాబ్దన్నర కాలంగా సామాజిక భద్రతకు నోచుకోకుండా వెట్టిచాకిరీ చేస్తున్నారు.

**15 ఏండ్ల శ్రమకు దక్కని గుర్తింపు:**

ఈ విభాగంలో చేరినప్పుడు ముప్పై ఏళ్ల వయసున్న యువకులు ఇప్పుడు యాభై ఏళ్లకు చేరుకున్నారు. కొందరు ఉద్యోగులు వయసు పైబడి, అనారోగ్య కారణాల వల్ల ఎలాంటి రిటైర్మెంట్ బెనిఫిట్స్ లేకుండా ఖాళీ చేతులతో ఇళ్లకు వెళున్నారు. విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు ఎవరైనా మరణిస్తే వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయే తప్ప, పీఎఫ్ ద్వారా అందే పెన్షన్ గానీ, ఇన్సూరెన్స్ వంటి కనీస సాయం కూడా అందడం లేదు. ఇది ముమ్మాటికీ ప్రభుత్వాలు చేస్తున్న మానవ హక్కుల ఉల్లంఘనే అని ఉద్యోగ సంఘాలు మండిపడుతున్నాయి.

**హామీలు నీటి మూటలేనా?**

ఎన్నికల సమయంలో అన్ని రాజకీయ పార్టీలు సమగ్ర శిక్షా ఉద్యోగుల సమస్యలను తీరుస్తామని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పిస్తామని, వేతనాలు పెంచుతామని హామీల వర్షం కురిపిస్తున్నాయి. కానీ, అధికార పీఠం ఎక్కాక బడ్జెట్ సాకులు చెపుతూ కాలయాపన చేయడం పరిపాటిగా మారింది. నెలల తరబడి వేతనాలు ఆలస్యం కావడం ఒకవైపు, భవిష్యత్తుకు భరోసా లేకపోవడం మరోవైపు ఉద్యోగులను అప్పుల ఊబిలోకి నెడుతోంది. ఉద్యోగ సంఘాల ప్రధాన డిమాండ్లు:

**వెనువెంటనే ఈపీఎఫ్ అమలు:** 26,041 మంది ఉద్యోగులందరికీ తక్షణమే ఈపీఎఫ్ ఖాతాలను ప్రారంభించి పీఎఫ్ సౌకర్యం కల్పించాలి.

**రెట్రోస్పెక్టివ్ (గత కాలం) నుండి చెల్లింపు:** ఉద్యోగులు విధుల్లో చేరిన నాటి నుండి (గత 15 ఏండ్ల కాలానికి) ప్రభుత్వ యాజమాన్య వాటాను లెక్కగట్టి ఉద్యోగుల పీఎఫ్ ఖాతాల్లో జమ చేయాలి, అప్పుడే సీనియర్ ఉద్యోగులకు న్యాయం జరుగుతుంది.

**సామాజిక భద్రత:** పీఎఫ్‌తో పాటు ఉచిత వైద్యం కోసం హెల్త్ కార్డులు, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలి.

విద్యా రంగాన్ని నడిపిస్తున్న సమగ్ర శిక్షా ఉద్యోగుల పట్ల ప్రభుత్వాలు ప్రదర్శిస్తున్న నిర్లక్ష్య వైఖరి సరికాదు. చట్టబద్ధమైన హక్కు అయిన భవిష్యనిధిని 15 ఏళ్లుగా నిరాకరించడం శ్రమదోపిడీ కిందకే వస్తుంది.

ఇప్పటికైనా పాలకులు, ఉన్నతాధికారులు స్పందించి 26,041 మంది కాంట్రాక్టు ఉద్యోగులకు 'ఈపీఎఫ్' వర్తింపజేసి, వారి కుటుంబాలకు సామాజిక భద్రత కల్పించాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది.

# బిఆర్ఎస్ పార్టీలో భారిగా చేరికలు



**ముత్తారం,జోర్దార్ ప్రతినిధి:** మహాదేవపూర్ మండలం కాళేశ్వరం గ్రామానికి చెందిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ అనుచరుడు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు షేక్ హైధర్ శనివారం కాంగ్రెస్ పార్టీని వీడీ మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.

దుద్దిల్ల శ్రీధర్ గెలుపు కోసం కృషిచేస్తే అధికారంలోకి వచ్చాక ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమయ్యాడని తెలిపారు. మూడేళ్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ఆరాచకాలను చూడలేక బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# భద్రకాళి ఆలయంలో శరన్నవరాత్రులకు అంకురార్పణ

- 27 కిలోల పసుపుతో అమ్మవారికి హరిద్రాభిషేకం
- నేటి నుంచి నవరాత్రి ఉత్సవాలు



**వరంగల్,(జోర్దార్ ప్రతినిధి)**వరంగల్‌లోని చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానంలో దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలకు శనివారం అంకురార్పణ నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని జగత్ప్రసూతికా అలంకారంలో అలంకరించి, భక్తులు సమర్పించిన 27 కిలోల పసుపుతో హరిద్రాభిషేకం నిర్వహించారు. పసుపుమయంగా దర్శనమిచ్చిన అమ్మవారిని భక్తులు దర్శించుకుని భక్తిపారవశ్యంలో మునిగిపోయారు. అనంతరం వాస్తు యాగం, పర్యగ్నికరణం నిర్వహించి సాయంత్రం అంకురార్పణ కార్యక్రమాన్ని పూర్తి చేశారు. ఆదివారం తెల్లవారు జామున 4 గంటలకు అమ్మవారికి పూర్ణాభిషేకంతో పరాభవ నామ సంవత్సర దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి.

# సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో

## ప్రజావాణి కార్యక్రమాన్ని యధావిధిగా కొనసాగుతుంది



**(వరంగల్ జోర్దార్ ప్రతినిధి)** సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమం యథావిధిగా కొనసాగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టరేట్,తో పాటు రెవెన్యూ డివిజన్ కార్యాలయాలు, మండల కార్యాలయాల్లో ప్రజా వాణి కార్యక్రమం యథావిధిగా నిర్వహించనున్నట్లు ఆమె ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

ఈ ప్రజావాణి కి జిల్లా ప్రజలు హాజరైవారి సమస్యలు పై దరఖాస్తులు సమర్పించగలరని కోరడమైనది.

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం

# మాట ఇచ్చి మూడేళ్లయినా..

## సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలకు మోక్షమెప్పుడు?

- ఏకాశీల పార్క్ సాక్షిగా ఇచ్చిన 'వంద రోజుల' హామీ ఏమైంది?
- క్రమబద్ధీకరణ, పే స్కేల్, హెల్త్ కార్డులు, ప్రసూతి సెలవులు కల్పించాలని డిమాండ్

**హనుమకొండ జోర్దార్ నిఘా విభాగం:** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాశాఖ కార్యక్రమాల అమలులో కీలకంగా పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు ఎప్పుడు పరిష్కారమవుతాయన్న ప్రశ్న తలెత్తుతోంది. రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర శిక్ష పరిధిలో పనిచేస్తున్న సుమారు 22 వేల మంది ఉద్యోగులు ఏళ్లుగా ఉద్యోగ భద్రత లేకుండా విధులు నిర్వహిస్తున్నారని సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం రాష్ట్ర బాధ్యుడు గోవిందు నరేష్ తెలిపారు.




### మూడేళ్ల క్రితం ఇచ్చిన హామీ ఏమైంది?

2023 సెప్టెంబర్ 13న హనుమకొండలోని ఏకాశీల పార్క్ వద్ద సమగ్ర శిక్ష ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారం కోసం ఆందోళన చేపట్టిన సమయంలో నాటి ప్రతిపక్ష నాయకుడు, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధర్నా శిబిరాన్ని సందర్శించి ఉద్యోగులకు సంఘీభావం తెలిపారని నరేష్ గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఉద్యోగుల సమస్యలను పరిష్కరించి ఉద్యోగ భద్రత కల్పిస్తామని అప్పట్లో హామీ ఇచ్చారని తెలిపారు. అయితే ఆ హామీ ఇచ్చి మూడేళ్లు పూర్తయినా సమస్యలు పరిష్కారం కాలేదని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎన్నో రోజులు గడిచినా తమ సమస్యలపై స్పష్టమైన నిర్ణయం తీసుకోకపోవడం బాధాకరమని పేర్కొన్నారు.

### క్రమబద్ధీకరణ కోసం ఎదురుచూపులు

దశాబ్దాలుగా కాంట్రాక్ట్, తాత్కాలిక విధానంలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల సర్వీసులను క్రమబద్ధీకరించాలని సంఘం డిమాండ్ చేస్తోంది. సుప్రీంకోర్టు ఉమాదేవి కేసు తీర్పు స్ఫూర్తితో దీర్ఘకాలంగా పనిచేస్తున్న అర్హత కలిగిన కాంట్రాక్ట్ ఉద్యోగుల కోసం ప్రత్యేక విధానం రూపొందించి న్యాయం చేయాలని కోరుతున్నారు. అదేవిధంగా సుప్రీంకోర్టు జగజిత్ సింగ్ కేసులో పేర్కొన్న 'సమాన పనికి సమాన వేతనం' సూత్రాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఒకే విధమైన బాధ్యతలు నిర్వహిస్తున్నప్పటికీ తమకు తక్కువ వేతనాలు అందుతున్నాయని, క్రమబద్ధీకరణ పూర్తయ్యే వరకు పూర్తి స్థాయి వేతన శ్రేణిని అమలు చేయాలని కోరుతున్నారు.

### కనీస వైద్య సదుపాయాలూ కరవే

క్షేత్రస్థాయిలో విద్యాశాఖ విధులు నిర్వహిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా తిరిగే సమగ్ర శిక్ష ఉద్యోగులకు కనీస వైద్య భద్రత కూడా లేదని సంఘం ఆవేదన వ్యక్తం చేసింది. అనారోగ్యం లేదా ప్రమాదం జరిగినప్పుడు వైద్య ఖర్చులను సొంతంగా భరించాల్సి వస్తోందని తెలిపింది. ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో తమకు ఆరోగ్య కార్డులు అందించాలని డిమాండ్ చేసింది. వేలాది మంది మహిళా ఉద్యోగులకు నిబంధనల ప్రకారం ప్రసూతి సెలవులు కల్పించాలని కోరింది. విధి నిర్వహణలో ప్రమాదవశాత్తూ లేదా అనారోగ్యంతో ఉద్యోగులు మరణించిన సందర్భాల్లో వారి కుటుంబాలను ఆదుకునేందుకు రూ.10 లక్షల పరిహారం చెల్లించడంతో పాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేసింది.

### 22 వేల కుటుంబాల భవిష్యత్తు ప్రశ్నార్థకం

సమగ్ర శిక్ష పరిధిలోని అన్ని విభాగాల్లో పనిచేస్తున్న సుమారు 22 వేల మంది ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని గోవిందు నరేష్ కోరారు. ఉద్యోగ భద్రత, క్రమబద్ధీకరణ, సమాన పనికి సమాన వేతనం, ఆరోగ్య కార్డులు, ప్రసూతి సెలవులు, మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు ఆర్థిక సహాయం వంటి అంశాలపై వెంటనే నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఏకాశీల పార్క్ వద్ద ఇచ్చిన హామీకి మూడేళ్లు పూర్తయిన నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికైనా స్పందించి తమ సమస్యలకు పరిష్కారం చూపాలని కోరారు.

ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోకపోతే సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని గోవిందు నరేష్ హెచ్చరించారు.

# పదేళ్లయినా పలిమెలకు అందని పాలన!

- కార్యాలయాల కోసం మహాదేవపూర్‌కు వెళ్లాల్సిందేనా?
- ప్రభుత్వ కార్యాలయాలను పలిమెలకు తరలించాలి
- ప్రజా కుల సంఘాల జేఏసీ చైర్మన్ పీక కిరణ్ మౌర్య డిమాండ్



**భూపాలపల్లి జోర్దార్ ప్రతినిధి:** మండలం ఏర్పడి పదేళ్లు గడిచినా పలిమెల ప్రజలకు స్థానికంగా ప్రభుత్వ పాలన అందుబాటులోకి రాకపోవడంపై ప్రజా కుల సంఘాల జేఏసీ చైర్మన్ పీక కిరణ్ మౌర్య ఆవేదన వ్యక్తం చేశారు. మండలానికి సంబంధించిన ప్రభుత్వ కార్యాలయాలు ఇప్పటికీ మహాదేవపూర్‌లోనే కొనసాగడం దురదృష్టకరమని విమర్శించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలం ఏర్పడినప్పుడు స్థానిక ప్రజలకు పాలన చేరువవుతుందని ఎన్నో ఆశలు కల్పించారని, కానీ పదేళ్లు గడిచినా ఆ ఆశలు నెరవేరలేదని అన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పనుల కోసం పేదలు, రైతులు, వృద్ధులు, మహిళలు మహాదేవపూర్‌కు వెళ్లాల్సి రావడంతో ప్రయాణ ఖర్చులు పెరగడమే కాకుండా సమయం కూడా వృథా అవుతోందని తెలిపారు.

ప్రజలకు పాలనను చేరువ చేయాల్సిన ప్రభుత్వం, ప్రభుత్వ సేవల కోసం ప్రజలే దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితిని కొనసాగించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రభుత్వాలు మారుతున్నా, పాలకులు మారుతున్నా పలిమెల ప్రజల సమస్యకు పరిష్కారం లభించకపోవడం పాలకులు, అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు.

### ఇప్పటికైనా స్పందించాలి

పలిమెల మండల ప్రజల ఇబ్బందులను గుర్తించి జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించాలని కిరణ్ మౌర్య డిమాండ్ చేశారు. మండలానికి సంబంధించిన ప్రభుత్వ కార్యాలయాలన్నింటినీ పలిమెలలోనే ఏర్పాటు చేసి ప్రజలకు స్థానికంగా పాలన అందించాలని కోరారు. పదేళ్లుగా ఎదురుచూస్తున్న ప్రజల సమస్యను ఇకనైనా పరిష్కరించి, మండల కేంద్రం ఏర్పాటుకు ఉన్న అసలు ఉద్దేశాన్ని నెరవేర్చాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ అజ్మీర ఫుల్ సింగ్ నాయక్, కో-కన్వీనర్ రామగిరి రాజు తదితరులు పాల్గొన్నారు.

# పోక్సో బాధితురాలు..

## అదృశ్యం అధికారులపై ఆరోపణలు

- హనుమకొండ హోమ్ నుంచి 17ఏళ్ల బాలిక పరార్
- 22 రోజులు దాచిపెట్టిన హనుమకొండ అధికారులు
- పోలీస్ ఫిర్యాదుతో అక్కడ వేసిన గొంగళి అక్కడే
- హనుమకొండ కలెక్టర్ గారు జర దేకో

**హన్మకొండ జోర్దార్ నిఘా విభాగం:** పోక్సో కేసులో బాధితురాలిగా ఉన్న బాలిక హన్మకొండ జిల్లాలోని స్వధర్ హోమ్ నుంచి అదృశ్యమై సుమారు 45 రోజులు గడిచినా, ఆమె ఆచూకీ మరియు భద్రతకు సంబంధించి అధికారులు సమర్థవంతమైన చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. బాలిక రక్షణకు సంబంధించిన అత్యంత సున్నితమైన అంశంలో ఇంతకాలం గడిచినా స్పష్టమైన చర్యలు కనిపించకపోవడంపై బాలల సంక్షేమ వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాలల రక్షణ, ముఖ్యంగా పోక్సో కేసుల్లో బాధిత బాలికల సంరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నప్పటికీ, హన్మకొండ జిల్లాలో మాత్రం పరిస్థితి అందుకు విరుద్ధంగా ఉందని బాలల సంక్షేమ సంఘాల ప్రతినిధులు విమర్శిస్తున్నారు.




### బాలిక అదృశ్యంపై సమాచారం గోప్యంగా ఉంచారా?

బాలిక స్వధర్ హోమ్ నుంచి వెళ్లిపోయిన విషయం కింది స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు తగిన విధంగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లలేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు జిల్లా కలెక్టర్‌కు వెంటనే అందించారా? బాలిక అదృశ్యమైన వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారా? ఆమెను గుర్తించేందుకు తీసుకున్న చర్యలు ఏమిటి? అనే అంశాలపై స్పష్టత ఇవ్వాలని బాలల సంక్షేమ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

బాధితురాలు పోక్సో కేసుకు సంబంధించిన బాలిక కావడంతో, ఆమె భద్రత విషయంలో సాధారణ నిర్లక్ష్యానికంటే మరింత తీవ్రమైన బాధ్యత అధికారులపై ఉంటుందని వారు పేర్కొంటున్నారు.

స్వధర్ హోమ్ నిర్వహణపై కూడా ఆరోపణలు

ఇదిలా ఉండగా, స్వధర్ హోమ్ నిర్వహణకు సంబంధించి కూడా గతంలో పలు ఆరోపణలు వచ్చినట్లు బాలల సంక్షేమ వర్గాలు పేర్కొంటున్నాయి. హోమ్‌లోని బాలికలు ఫోన్‌లో మాట్లాడుకునే విషయంలో అనుమతులు కల్పిస్తూ డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు గతంలో వచ్చినట్లు వారు చెబుతున్నారు. ఈ అంశంపై గతంలో అధికారులు హెచ్చరికలు జారీ చేసినప్పటికీ పరిస్థితిలో ఆశించిన మార్పు రాలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. అయితే ఈ ఆరోపణలపై అధికారికంగా విచారణ జరిపి వాస్తవాలను నిర్ధారించాల్సిన అవసరం ఉందని బాలల సంక్షేమ సంఘాలు స్పష్టం చేస్తున్నాయి.

### బాధ్యులపై చర్యలు ఎప్పుడు?

గతంలో ములుగు జిల్లాలో బాలల సంరక్షణకు సంబంధించిన ఇలాంటి ఘటన వెలుగులోకి వచ్చినప్పుడు అప్పటి జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకున్న విషయాన్ని బాలల సంక్షేమ వర్గాలు గుర్తుచేస్తున్నాయి.

అయితే హన్మకొండ జిల్లాలో బాలిక అదృశ్యమైన ఘటనకు సంబంధించి ఇప్పటివరకు బాధ్యత నిర్ధారణ లేదా స్పష్టమైన చర్యలు కనిపించకపోవడం పట్ల వారు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

బాలిక ఆచూకీ కోసం ఇప్పటివరకు చేపట్టిన చర్యలు, పోలీసులకు ఇచ్చిన సమాచారం, అధికారుల మధ్య జరిగిన సమాచార మార్పిడి, హోమ్ నుంచి బాలిక బయటకు వెళ్లిన పరిస్థితులు తదితర అంశాలపై సమగ్ర విచారణ జరపాలని వారు కోరుతున్నారు.

### అధికారుల పనితీరుపై సమీక్ష చేయాలి

జిల్లా బాలల సంక్షేమ, సంరక్షణ వ్యవస్థలో అనుభవం మరియు సమన్వయం లోపించడం వల్లే ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటున్నాయనే విమర్శలు కూడా వినిపిస్తున్నాయి. బాలల సంరక్షణకు సంబంధించిన కీలక విభాగాల్లో పనిచేస్తున్న అధికారుల పనితీరును ఉన్నతాధికారులు సమీక్షించాలని, అవసరమైతే అనుభవజ్ఞులైన అధికారులను నియమించాలని బాలల సంక్షేమ సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేస్తున్నారు.

### ముగ్గురు అధికారుల పాత్రపై విచారణ జరపాలి

పోక్సో బాధితురాలు స్వధర్ హోమ్ నుంచి అదృశ్యమైన ఘటనలో స్వధర్ హోమ్ ఇన్‌చార్జి, సంబంధిత బాలల హక్కుల పరిరక్షణ సమన్వయకర్త, జిల్లా బాలల పరిరక్షణ అధికారి వారి పాత్ర, బాధ్యత, పర్యవేక్షణలో లోపాలు ఉన్నాయా అనే అంశాలపై సమగ్ర విచారణ జరిపించాలని బాలల సంక్షేమ సంఘాలు కోరుతున్నాయి.

బాలిక హోమ్ నుంచి బయటకు వెళ్లిన సమయం, హాజరు రిజిస్టర్, సీసీ కెమెరా రికార్డులు అందుబాటులో ఉన్నాయా, హోమ్ సిబ్బంది తీసుకున్న చర్యలు, పోలీసులకు సమాచారం ఇచ్చిన సమయం, ఉన్నతాధికారులకు సమాచారం చేరిన సమయం తదితర అంశాలను పరిశీలించాలని డిమాండ్ చేస్తున్నారు.

### బదిలీ పోస్టింగ్‌పై కూడా స్పష్టత ఇవ్వాలి

ఇదిలా ఉండగా, ప్రస్తుత హన్మకొండ బాలల హక్కుల పరిరక్షణ సమన్వయకర్తకు సంబంధించి గత బదిలీల సమయంలో జరిగిన పోస్టింగ్ వ్యవహారంపైనా పలువురు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. గతంలో రెండో బహుళ మండల పరిధిలోని తుంగతుర్తి, సూర్యాపేట జిల్లాకు బదిలీ అయిన అనంతరం తిరిగి మొదటి బహుళ మండల పరిధిలోని హన్మకొండలోనే పోస్టింగ్ పొందిన వ్యవహారంపై పూర్తి వివరాలను అధికారులు వెల్లడించాలని వారు కోరుతున్నారు.

ఈ పోస్టింగ్ నిబంధనల ప్రకారమే జరిగిందా? బదిలీ ఉత్తర్వులు ఎలా ఉన్నాయి? ఏ ప్రాతిపదికన తిరిగి పోస్టింగ్ ఇచ్చారు? అనే అంశాలపై పారదర్శకంగా విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నారు. రాజకీయ పలుకుబడితో పోస్టింగ్ జరిగిందనే ఆరోపణలు నిజమా కాదా అన్నది కూడా అధికారిక విచారణ ద్వారానే తేల్చాలని వారు పేర్కొంటున్నారు.

### కలెక్టర్ తక్షణమే స్పందించాలి

పోక్సో బాధితురాలి అదృశ్యం సాధారణ ఘటన కాదని, బాలిక భద్రతకు సంబంధించిన అత్యంత సున్నితమైన అంశమని బాలల సంక్షేమ సంఘాలు పేర్కొంటున్నాయి.

జిల్లా కలెక్టర్ తక్షణమే ఈ వ్యవహారంపై ప్రత్యేక దృష్టి సారించి బాలిక ఆచూకీ కోసం తీసుకున్న చర్యలను సమీక్షించాలని,

స్వధర్ హోమ్ నిర్వహణపై విచారణ జరిపించాలని,బాలిక అదృశ్యమైన పరిస్థితులను పూర్తిగా వెలుగులోకి తేవాలని,సంబంధిత అధికారుల బాధ్యతను నిర్ధారించాలని,నిర్లక్ష్యం లేదా విధి నిర్వహణలో లోపం ఉన్నట్లు తేలితే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని,

పోక్సో బాధితురాలికి అవసరమైన రక్షణ, పునరావాసం కల్పించేలా చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

బాధిత బాలిక ఆచూకీ, భద్రత విషయంలో ఎలాంటి ఆలస్యం జరగకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని, ఘటనపై వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని బాలల సంక్షేమ సంఘాలు కోరుతున్నాయి.

అధికారులు స్పందించకపోతే ఈ అంశాన్ని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ, రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ సంస్థ, జాతీయ బాలల హక్కుల పరిరక్షణ సంస్థతో పాటు సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని వారు హెచ్చరించారు.

# పేద రైతు కుటుంబం నుంచి పరిశోధకుడిగా

## ఎదిగిన డాక్టర్ కందె రమేష్

- ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి మైక్రోబయాలజీలో పీహెచ్‌డీ.. ఈటల రాజేందర్ ఘన సన్మానం



**హైదరాబాద్ జోర్దార్:** గ్రామీణ నేపథ్యం.. పేద రైతు కుటుంబం.. ప్రభుత్వ విద్యాసంస్థల్లో తెలుగు మాధ్యమంలో చదువు.. అయినా పట్టుదలతో ఉన్నత శిఖరాలను అధిరోహించారు డాక్టర్ కందె రమేష్. ఆయన సాధించిన విద్యా విజయాన్ని గుర్తించిన పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ ఘనంగా సన్మానించి అభినందించారు.

కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండలం లక్ష్మణపల్లి గ్రామానికి చెందిన కందె రాజయ్య, రాధ దంపతుల కుమారుడైన డాక్టర్ కందె రమేష్ ఇటీవల ఉస్మానియా విశ్వవిద్యాలయం 85వ స్నాతకోత్సవంలో మైక్రోబయాలజీలో పీహెచ్‌డీ పట్టా అందుకున్నారు. ప్రొఫెసర్ సందీప్త బూర్గుల పర్యవేక్షణలో సెప్సిస్ వ్యాధి పురోగతిలో రోగనిరోధక ప్రతిస్పందనకు సంబంధించి హాప్టోగ్లోబిన్ పాత్రలపై పరిశోధన పూర్తి చేశారు.

### సీబీఐఆర్-నెట్‌లో 91వ ర్యాంకు

సాధారణ రైతు కుటుంబం నుంచి వచ్చిన రమేష్ విద్యాభ్యాసం మొత్తం ప్రభుత్వ విద్యాసంస్థల్లో తెలుగు మాధ్యమంలోనే సాగింది. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తూ ఉన్నత విద్యను కొనసాగించిన ఆయన, ప్రతిష్ఠాత్మక సీఆర్‌ఐఆర్-నెట్ పరీక్షలో జాతీయ స్థాయిలో 91వ ర్యాంకు సాధించడం విశేషం. కష్టపడి చదివితే గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు సైతం ఉన్నత స్థాయికి చేరుకోగలరని ఆయన ప్రయాణం చాటిచెబుతోంది.

### యువతకు స్ఫూర్తిదాయకం

డాక్టర్ కందె రమేష్ సాధించిన విజయాలను ఈటల రాజేందర్ ప్రత్యేకంగా అభినందించారు. పేదరికాన్ని అధిగమించి పరిశోధనా రంగంలో పీహెచ్‌డీ సాధించడం గ్రామీణ ప్రాంత యువతకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు.

ప్రస్తుతం రమేష్ హైదరాబాద్‌లోని మైక్రోఎన్ లైఫ్ సైన్సెస్ సంస్థ వ్యవస్థాపకుడిగా కొనసాగుతూ పరిశోధన, శిక్షణ, శాస్త్రీయ పారిశ్రామిక రంగాల్లో సేవలందిస్తున్నారు.

విద్యతో పాటు పరి శోధన, స్వయం ఉపాధి రంగాల్లోనూ తనదైన ముద్ర వేస్తూ ముందుకు సాగుతున్నారు.

# సింగరేణి కార్మికులకు లాభాల

## వాటా 36 శాతం వెంటనే చెల్లించాలి



- గోలేటిలో టీబీజీకేఎస్ నాయకుల డిమాండ్.

**బెల్లంపల్లి జోర్దార్ ప్రతినిధి:** సింగరేణి ఉద్యోగులకు 2025 -26 ఆర్థిక సంవత్సరంలో వచ్చిన లాభాలను ప్రకటించి, 36 శాతం లాభాల వాటాను వెంటనే చెల్లించాలని, గోలేటి సిహెచ్పీ లో ఏర్పాటు చేసిన సమావేశంలో బెల్లంపల్లి ఏరియా వైస్ ప్రెసిడెంట్ మాత్రాజు శ్రీనివాసరావు డిమాండ్ చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కెసిఆర్ హాయంలో 14 శాతం ఉన్న లాభాల వాటాను 33 శాతం వరకు పెంచారని, గత సంవత్సరం 34 శాతం చెల్లించగా, ఈ సంవత్సరం 36 శాతం చెల్లించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ కార్మికులకు 25వేల రూపాయల లాభాల వాటా చెల్లించాలని కోరారు.

### సింగరేణి కార్మిక గర్జన సభను విజయవంతం చేయాలి.

ఈ నెల 14వ తేదీన గోదావరిఖనిలో "సింగరేణి కార్మిక గర్జన" పేరిట నిర్వహించే భారీ బహిరంగ సభకు కేటీఆర్ ముఖ్యఅతిథిగా రానున్నారని, కార్యక్రమానికి సింగరేణి కార్మికులు భారీ సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మంగీలాల్, మారిన వెంకటేష్, ఓరం కిరణ్, మద్రి సమ్మయ్య, ఆర్ శ్రీనివాస్, మెరుగు రమేష్, గొల్ల కృష్ణ,వరలక్ష్మి, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ విస్తరణ అధికారుల అర్థమే మార్చేసిన ప్రభుత్వాలు

- ఉన్నతాధికారుల నిర్లక్ష్యంతో వ్యవసాయ విస్తరణ అధికారి తన అసలు పాత్రకు దూరమవుతున్నాడా?
- వ్యవసాయ విస్తరణ అధికారి కాదు...
- అగ్రికల్చర్ ఎక్స్ 'టెన్షన్ ' అధికారి!

రైతులకు సాగు సలహాలు అందించాల్సిన వ్యవసాయ విస్తరణ అధికారులను సమాచార నమోదు సిబ్బందిగా మార్చడం రైతాంగానికి తీవ్ర నష్టం కలిగించే పరిణామం.

వ్యవసాయ విస్తరణ అధికారుల ప్రధాన బాధ్యత రైతులకు సాగు పద్ధతులు, పంటల నిర్వహణ, తెగుళ్లు--వ్యాధుల నివారణ, ఎరువులు, పురుగు మందుల వినియోగం, ఆధునిక సాంకేతికత వంటి అంశాలపై శాస్త్రీయ సలహాలు అందించడం. రైతు పొలానికి వెళ్లి పంటను పరిశీలించి, సమస్యను గుర్తించి, సరైన పరిష్కారం చూపించాల్సిన క్షేత్రస్థాయి నిపుణులు వారు.

కానీ గత కొన్నేళ్లుగా వారికి అప్పగిస్తున్న పనుల స్వరూపం పూర్తిగా మారిపోయింది. చేతి పరికరాల ద్వారా నిరంతరంగా అంతర్జాల నమోదులు, రైతు గుర్తింపు కార్డుల నమోదు, విత్తనాల ముందస్తు బుకింగ్ దరఖాస్తులు, పీఎం కిసాన్, ఈ-కేవైసీ, బ్యాంకు ఖాతాల వివరాల సేకరణ, వివిధ పథకాల సమాచారాన్ని అంతర్జాలంలో నమోదు చేయడం వంటి పనులతోనే విస్తరణ అధికారులు ఎక్కువ సమయం గడపాల్సి వస్తోంది.

ఫలితంగా రైతు పొలంలో ఉండాల్సిన వ్యవసాయ అధికారి కంప్యూటర్, చేతి పరికరం ముందు కూర్చునే సమాచార నమోదు సిబ్బందిగా మారిపోతున్నారు.

## విస్తరణ అధికారి ఎందుకు వెనుకబడిపోయాడు?

వ్యవసాయ రంగం ఆధునిక సాంకేతికత వైపు వేగంగా దూసుకెళ్తున్నప్పటికీ, విస్తరణ అధికారుల అసలు పాత్ర మాత్రం క్రమంగా వెనుకబడుతోంది. కృత్రిమ మేధ, డ్రోన్ల వినియోగం, దూరసంవేదన, డిజిటల్ వ్యవసాయం వంటి సాంకేతికతలు రైతులకు చేరాల్సిన సమయంలో, విస్తరణ అధికారులు మాత్రం సమాచార నమోదు పనుల్లో చిక్కుకుపోతున్నారు.

వారికి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై శిక్షణ ఇవ్వాల్సిన సమయంలో, దరఖాస్తుల నిర్వహణ, అంతర్జాల నమోదులు, సమాచార సేకరణ వంటి పనులను అప్పగిస్తున్నారు. దీంతో రైతులకు కొత్త సాంకేతికతను పరిచయం చేయాల్సిన వ్యవస్థే బలహీనపడుతోంది.

## రైతుకు సలహా ఎవరు ఇస్తారు?

వ్యవసాయ శాఖలో క్షేత్రస్థాయిలో పనిచేసే విస్తరణ అధికారుల సమయం ఎక్కువ భాగం అంతర్జాల నమోదులు, దరఖాస్తుల నిర్వహణ, సమాచార సేకరణలోనే గడిచిపోతే రైతులకు శాస్త్రీయ సాగు సలహాలు అందించేది ఎవరు?

రైతు పంటను పరిశీలించడం, సమస్యలను గుర్తించడం, సరైన సాగు పద్ధతులను సూచించడం, తెగుళ్లు--వ్యాధుల నివారణపై అవగాహన కల్పించడం, కొత్త సాంకేతికతను రైతులకు పరిచయం చేయడం --- ఇవే విస్తరణ అధికారుల అసలు బాధ్యతలు. కానీ ఈ బాధ్యతలకు సమయం లేకుండా చేయడం వల్ల రైతు మరియు వ్యవసాయ శాఖ మధ్య ఉన్న ప్రత్యక్ష సంబంధం బలహీనపడుతోంది.

## ప్రైవేటు ప్రచారాలకు అవకాశం

ప్రభుత్వ వ్యవసాయ విస్తరణ వ్యవస్థ క్షేత్రస్థాయిలో బలహీనపడుతున్న పరిస్థితిని కొన్ని ప్రైవేటు జీవసాంకేతిక సంస్థలు తమకు అనుకూలంగా ఉపయోగించుకుంటున్నాయి.

ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాల్లో ప్రభావశీల ప్రచారకర్తలను ఉపయోగించి, తమ ఉత్పత్తులతో అత్యుత్తమ ఫలితాలు సాధించినట్లు చూపించే దృశ్యాలను రైతులకు చేరవేస్తున్నారు. శాస్త్రీయంగా సరైన సమాచారం అందించే ప్రభుత్వ వ్యవస్థ బలహీనపడుతున్న కొద్దీ, ఇలాంటి ప్రచారాల ప్రభావానికి రైతులు గురయ్యే అవకాశం పెరుగుతోంది.

రైతుకు సరైన శాస్త్రీయ సలహా అందించాల్సిన చోట సామాజిక మాధ్యమాల ప్రచారం ప్రత్యామ్నాయంగా మారకూడదు.

## సమాచార సేకరణకు ప్రత్యామ్నాయ మార్గాలు అవసరం

రైతు భరోసా వంటి పథకాలకు బ్యాంకు ఖాతా వివరాలు అవసరమైతే, వాటిని నిర్దిష్ట వ్యవధిలో ఇతర సులభమైన డిజిటల్ మార్గాల ద్వారా సేకరించే విధానాలను ప్రభుత్వం రూపొందించవచ్చు.

కేంద్ర ప్రభుత్వం పీఎం కిసాన్ నిధులను ఆధార్‌తో అనుసంధానమైన బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తున్న విధానాన్ని మరింత సమర్థంగా ఉపయోగించుకోవడం ద్వారా చెల్లింపులను పారదర్శకంగా నిర్వహించే అవకాశం ఉంది. అలాంటి వ్యవస్థలను ఉపయోగించకుండా ప్రతి దశలోనూ విస్తరణ అధికారులపై అంతర్జాల నమోదుల భారాన్ని మోపడం సరైన విధానం కాదు.

డిజిటల్ వ్యవస్థలను ఉపయోగించాల్సింది అధికారులపై పని భారం పెంచడానికి కాదు... పని భారాన్ని తగ్గించడానికి.

## విస్తరణ అధికారి అంటే సమాచార నమోదు సిబ్బంది కాదు

వ్యవసాయ విస్తరణ అధికారి అంటే కేవలం సమాచారాన్ని నమోదు చేసే ఉద్యోగి కాదు. ఆయన రైతుకు శాస్త్రీయ సలహా ఇచ్చే క్షేత్రస్థాయి నిపుణుడు.

రైతు పొలంలో ప్రత్యక్షంగా ఉండి పంట పరిస్థితిని అంచనా వేయడం, సమస్యలను గుర్తించడం, సరైన పరిష్కారాలను సూచించడం, రైతులకు అవగాహన కల్పించడం --- ఇవే ఆయన ప్రధాన బాధ్యతలు.

అందుకే ప్రభుత్వం వెంటనే విస్తరణ అధికారుల విధులను పునఃసమీక్షించాలి. అంతర్జాల నమోదు, సమాచార నమోదు, పథకాల డిజిటల్ ప్రక్రియల కోసం ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేయాలి.

వ్యవసాయ విస్తరణ అధికారులను రైతు సేవలు, సాగు సలహాలు, పంటల పరిశీలన, సాంకేతిక పరిజ్ఞానం బదిలీ వంటి ప్రధాన బాధ్యతలకు మాత్రమే పరిమితం చేయాలి.

లేకపోతే సాంకేతికంగా వ్యవసాయం ముందుకు వెళ్తున్న సమయంలో, రైతుకు అత్యంత అవసరమైన క్షేత్రస్థాయి వ్యవసాయ విస్తరణ వ్యవస్థ మాత్రం మరింత వెనుకబడిపోయే ప్రమాదం ఉంది.

## వ్యవసాయ విస్తరణ అధికారి కాదు... వ్యవసాయ 'ఒత్తిడి' అధికారి!

రైతులకు సాగు సలహాలు ఇవ్వాల్సిన అధికారులు చేతి పరికరాలు, దరఖాస్తులు, అంతర్జాల నమోదులు, సమాచార నమోదు పనులతో సతమతమవుతున్నారు.

## 'వ్యవసాయ విస్తరణ'ను 'వ్యవసాయ ఒత్తిడి'గా మార్చొద్దు!

రైతు పొలంలో ఉండాల్సిన అధికారి సమాచార నమోదు పనుల్లో ఉంటే... రైతుకు శాస్త్రీయ సాగు సలహాలు ఎవరు ఇస్తారు?

విస్తరణ అధికారులను సమాచార నమోదు సిబ్బందిగా కాకుండా- రైతు సేవకులుగా పనిచేయనివ్వాలి.

విస్తరణ అధికారిని రైతు పొలం నుంచి చేతి పరికరం ముందు కూర్చోబెట్టడం డిజిటల్ వ్యవసాయం కాదు.అది రైతు సేవలను బలహీనపరచడం.

**రావుల రాజేశం**
**లెక్చరర్ జర్నలిస్ట్**
**హైదరాబాద్**

# అప్పుల బాధతో హమాలీ కార్మికుడి మృతి

**హసన్‌పర్తి,(జోర్దార్ ప్రతినిధి)**హసన్‌పర్తి పోలీస్‌స్టేషన్ పరిధిలోని నాగారం గ్రామానికి చెందిన మానుపాటి సదయ్య (44) అప్పుల బాధతో ఎలుకల మందు తాగి చికిత్స పొందుతూ మృతి చెందారు. ఎఫ్‌సీఐ వద్ద హమాలీగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్న సదయ్య, కుటుంబ అవసరాల కోసం చేసిన అప్పులు తీర్చలేక మనస్తాపానికి గురయ్యారు. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి 7 గంటలకు ఇంట్లో ఎలుకల మందు తాగగా, కుటుంబ సభ్యులు ఎంజీఎం ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ రాత్రి 10.45 గంటలకు మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. మృతుడి భార్య రాధిక ఫిర్యాదు మేరకు హసన్‌పర్తి పోలీసులు కేసు నమోదు చేశారు. తన భర్త మృతిపై ఎలాంటి అనుమానాలు లేవని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఇన్‌స్పెక్టర్ ఎ. మహేందర్ తెలిపారు. ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని వెల్లడించారు.

# గెస్ట్ ఫ్యాకల్టీ నియామకాల్లో డీఐఈఓ కార్యాలయంపై ఆరోపణలు

- ఉత్తర్వులు రాకముందే నియామకం జరిగిందా?
- అర్హుడైన స్థానిక అభ్యర్థి దరఖాస్తు స్వీకరణకు నిరాకరణ!
- పొరుగు జిల్లా అభ్యర్థికి ప్రాధాన్యమిస్తున్నారంటూ దేవేందర్ ఫిర్యాదు

**వరంగల్, (జోర్దార్ ప్రతినిధి):**ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో గెస్ట్ ఫ్యాకల్టీ నియామకాల వ్యవహారం వరంగల్ జిల్లాలో వివాదాస్పదంగా మారింది. నిబంధనల ప్రకారం నియామక ప్రక్రియ చేపట్టాల్సి ఉండగా, రాయపర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జంతుశాస్త్ర విభాగానికి సంబంధించి ముందస్తుగానే ఒకరిని విధుల్లోకి తీసుకున్నారనే ఆరోపణలు వెలువడ్డాయి. అంతేకాకుండా అర్హత కలిగిన స్థానిక అభ్యర్థి దరఖాస్తును స్వీకరించేందుకు అధికారులు నిరాకరించారంటూ బాధితుడు టి. దేవేందర్ వరంగల్ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారికి (డీఐఈఓ) ఫిర్యాదు చేశారు.

## ఉత్తర్వులు రాకముందే విధుల్లోకి?

2026--27 విద్యా సంవత్సరానికి గెస్ట్ ఫ్యాకల్టీ నియామకాలు చేపట్టేందుకు రాష్ట్ర ఇంటర్మీడియట్ విద్యాశాఖ డైరెక్టర్ ఈ నెల 7న ఉత్తర్వులు జారీ చేసినట్లు బాధితుడు పేర్కొన్నారు. అయితే, ఆ ఉత్తర్వులు వెలువడకముందే రాయపర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జంతుశాస్త్ర విభాగంలో ఒక వ్యక్తిని విధుల్లోకి తీసుకున్నారని ఆయన ఆరోపించారు. సుమారు 15 రోజులుగా సదరు వ్యక్తి విధులు నిర్వహిస్తున్నట్లు తనకు తెలిసిందని దేవేందర్ తెలిపారు.

అధికారిక ప్రకటన, దరఖాస్తుల స్వీకరణ, అర్హతల పరిశీలన, ఎంపిక ప్రక్రియ పూర్తికాకముందే నియామకం ఎలా జరిగిందనే ప్రశ్నలు తలెత్తుతున్నాయని ఆయన పేర్కొన్నారు.

## దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఇవ్వలేదంటూ ఆరోపణ

రాయపర్తి కళాశాలలోని జంతుశాస్త్ర గెస్ట్ ఫ్యాకల్టీ ఖాళీకి తాను అర్హుడినని పేర్కొంటూ దేవేందర్ డీఐఈఓ కార్యాలయాన్ని సంప్రదించినట్లు తెలిపారు. ఈ నెల 8, 9 తేదీల్లో రెండుసార్లు కార్యాలయానికి వెళ్లినా తన దరఖాస్తును స్వీకరించలేదని ఆరోపించారు.ఇప్పటికే ఒకరు విధులు నిర్వహిస్తున్నారని, వారినే కొనసాగిస్తామని సిబ్బంది చెప్పినట్లు దేవేందర్ పేర్కొన్నారు. ప్రభుత్వ నియామక ప్రక్రియలో అర్హత ఉన్న అభ్యర్థి దరఖాస్తు సమర్పించే అవకాశమే ఇవ్వకపోవడం సమంజసం కాదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

## స్థానికతను పక్కనపెట్టి పొరుగు జిల్లా అభ్యర్థికే ప్రాధాన్యమా?

నియామక ప్రక్రియలో స్థానికతతో పాటు విద్యార్హతలు, గతంలో గెస్ట్ ఫ్యాకల్టీగా పనిచేసిన అనుభవం, బోధనా ఫలితాలు తదితర అంశాలను పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుందని దేవేందర్ పేర్కొన్నారు. ఈ అర్హతలు తనకు ఉన్నప్పటికీ తన దరఖాస్తును స్వీకరించలేదని తెలిపారు.తనకు బదులుగా పొరుగు జిల్లా జనగామకు చెందిన మల్టీజోన్--2 అభ్యర్థికి ప్రాధాన్యం కల్పించే ప్రయత్నం జరుగుతోందని ఆయన ఆరోపించారు. అయితే ఈ ఆరోపణలపై సంబంధిత అధికారుల వివరణ వెలువడాల్సి ఉంది.

## ఉన్నతాధికారులను ఆశ్రయిస్తా: దేవేందర్

తనకు జరిగిన అన్యాయంపై వరంగల్ డీఐఈఓకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు దేవేందర్ తెలిపారు. నిబంధనల ప్రకారం తన దరఖాస్తును స్వీకరించి, అర్హతలను పరిశీలించి, పారదర్శకంగా ఎంపిక ప్రక్రియ నిర్వహించాలని కోరారు.తన ఫిర్యాదుపై న్యాయం జరగకపోతే మల్టీజోన్--1 ఆర్జేడీతో పాటు హైదరాబాద్‌లోని ఇంటర్మీడియట్ విద్యాశాఖ కమిషనర్‌ను కలిసి ఫిర్యాదు చేస్తానని ఆయన వెల్లడించారు.

## అధికారుల స్పందన రావాల్సి ఉంది

గెస్ట్ ఫ్యాకల్టీ నియామకాల్లో పారదర్శకత పాటించాలనే డిమాండ్ నేపథ్యంలో రాయపర్తి కళాశాలలో జంతుశాస్త్ర విభాగానికి సంబంధించిన నియామక ప్రక్రియపై అధికారులు స్పష్టత ఇవ్వాల్సి ఉంది. ఉత్తర్వులకు ముందే ఎవరైనా విధుల్లోకి చేరారా? దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ఏ విధంగా జరిగింది? స్థానిక అభ్యర్థి దరఖాస్తును ఎందుకు స్వీకరించలేదు? అనే అంశాలపై అధికారిక వివరణ వెలువడాల్సి ఉంది.

# ప్రజల అవసరాల మేరకు స్పందించిన సర్పంచ్ ఇల్లందుల సంజీవ్



- ఆదివారంపేట స్మశానవాటికలో ప్లాట్‌ఫారం పనులు చేపట్టిన సర్పంచ్.

**రామగిరి జోర్దార్ ప్రతినిధి:**పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం ఆదివారంపేట గ్రామపంచాయతీ పరిధిలోని స్మశానవాటికలో దహన సంస్కారాలు నిర్వహించే సమయంలో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకొని ప్రజల అవసరాల మేరకు స్పందించిన గ్రామ సర్పంచ్ ఇల్లందుల సంజీవ్ స్మశానవాటికలో ప్లాట్‌ఫారం నిర్మాణ పనులు చేపించారు.దహన సంస్కారాల సమయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు స్మశానవాటికలో అవసరమైన సదుపాయాల కల్పనకు సర్పంచ్ చర్యలు తీసుకున్నారు. గ్రామ ప్రజల అవసరాలను గుర్తించి, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మైదం వెంకటేష్, చింతల అనిల్, యువజన నాయకుడు మైదం అనిల్, దాస్పెల్లి అంజిరెడ్డి, గ్రామస్తులు

# పెద్దపల్లి జిల్లాలో అటవీశాఖ అధికారుల అవినీతి భాగోతం బట్టబయలైంది

- అధికారుల కనుసన్నల్లోనే యథేచ్ఛగా సాగుతున్న కలప జీరో దందా మరియు అక్రమ రవాణాపై ప్రత్యేక కథనం
- ప్రభుత్వ ఖజానాకు గండి.. అధికారులకు కోట్లు..!
- పెద్దపల్లి జిల్లాలో అటవీ సంపద కొల్లగొట్టుకుపోతోంది

**పెద్దపల్లి జోర్దార్ బ్యూరో:**నిబంధనల ప్రకారం అడవులను కాపాడాల్సిన అటవీశాఖ అధికారులే అక్రమార్కులతో చేతులు కలిపి అటవీ సంపదను దోచుకుంటున్న వైనం పెద్దపల్లి జిల్లాలో బట్టబయలవుతోంది. విలువైన టేకు మరియు ఇతర కలపను ఎలాంటి అనుమతులు, పర్మిట్లు లేకుండా, అధికారిక రికార్డుల్లో నమోదు చేయ కుండా రాత్రికి రాత్రే తరలిస్తూ 'జీరో దందా' పేరుతో భారీ అక్రమ దందా సాగిస్తున్నారు.

ఈ అక్రమ రవాణాకు కొందరు ఉన్నతాధి కారులు, క్షేత్రస్థాయి సిబ్బంది పూర్తిగా సహకరిస్తూ ప్రతి నెలా కోట్ల రూపాయలు అక్రమంగా ఆర్జిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.

## అక్రమ రవాణా సాగుతున్న తీరు ఇలా..

**1. రాత్రి వేళల్లోనే రవాణా:**
చీకటి పడగానే అటవీ ప్రాంతాల నుండి విలువైన కలప లోడ్లతో లారీలు, డీసీఎంలు జిల్లా సరిహద్దులు దాటుతున్నాయి. పగటిపూట కనిపించని హడావుడి రాత్రి వేళల్లో కనిపిస్తోంది.

**2. నకిలీ వే బిల్లులు, తప్పుడు పత్రాల సృష్టి:**
తనిఖీల్లో దొరకకుండా ఉండేందుకు అక్రమార్కులు నామమాత్రపు పత్రాలు, నకిలీ వే బిల్లులను సృష్టిస్తున్నారు. ఉన్న లెక్క కంటే ఎక్కువ కలపను అదే బిల్లుపై తరలించడం పరిపాటిగా మారింది.

**3. చెక్‌పోస్టుల్లో మామూళ్ల పంపిణీ:**
ప్రతి చెక్‌పోస్ట్ దాటడానికి ముందే అధికారులకు భారీగా లంచాలు ముడుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. మామూళ్లు అందడంతో అధికారులు తనిఖీలు చేయకుండా వదిలేస్తున్నారని స్థానికులు చెబుతున్నారు.

**4. చూసి చూడనట్టు ఉంటున్న క్షేత్రస్థాయి సిబ్బంది:**
అక్రమ రవాణా వాహనాల రాకపోకలపై ముందస్తు సమాచారం ఉన్నప్పటికీ క్షేత్రస్థాయి సిబ్బంది నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. పై అధికారుల ఆదేశాలంటూ మౌనం వహిస్తున్నారు.

## సరిహద్దులు దాటుతున్న అటవీ సంపద - డిపోలతో లోపాయికారీ ఒప్పందాలు

జిల్లాలోని అటవీ ప్రాంతాల నుండి కొల్లగొట్టిన టేకు, ఇతర విలువైన కలప యథేచ్ఛగా పొరుగు జిల్లాలకు మరియు ఇతర రాష్ట్రాలకు తరలిపోతోంది. స్థానిక కలప డిపోలు, సామిల్లు యజమానులతో అటవీ అధికారులు లోపాయికారీ ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు తెలుస్తోంది. దీంతో ప్రభుత్వ ఖజానాకు భారీగా ఆదాయ నష్టం జరగడంతో పాటు పర్యావరణం తీవ్రంగా దెబ్బతింటోంది.

## ప్రజల డిమాండ్:

ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ, పర్యావరణాన్ని నాశనం చేస్తున్న ఈ అవినీతి నెట్‌వర్క్‌పై తక్షణమే ఉన్నతస్థాయి విచారణ జరిపి, బాధ్యులైన అధికారులు, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు, పర్యావరణ ప్రేమికులు డిమాండ్ చేస్తున్నారు. జీరో దందా వెనుక ఉన్న పెద్ద తలకాయలను బయటకు లాగాలని కోరుతున్నారు.

# కాగితాలకే పరిమితమైన మెడికల్ కళాశాలలు క్షేత్రంలో మౌలిక వసతులు మృగ్యం

- ప్రభుత్వాలపై జనసేన ఫైర్
- జగిత్యాల, సిరిసిల్ల, భూపాలపల్లి సహా కొత్త మెడికల్ కళాశాలల్లో ఇదే దుస్థితి - బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు ప్రభుత్వాల వైఫల్యమే కారణం: జనసేన రాష్ట్ర నేత డా. బండారి రాజ్‌కుమార్




**జోర్దార్ ప్రతినిధి భూపాలపల్లి:**తెలంగాణలో వైద్య విద్య వ్యవస్థ దయనీయ స్థితిలో ఉందని జనసేన పార్టీ రాష్ట్ర నేత డా. బండారి రాజ్‌కుమార్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రెండూ నాణ్యమైన వైద్య విద్యకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యాయని మండిపడ్డారు.

"మెడికల్ కళాశాలలు తెరవడం, నేమ్ బోర్డులు పెట్టడం, అనుమతులు తెచ్చుకోవడం అభివృద్ధి కాదు. కనీస వసతుల కోసం విద్యార్థులు ఇబ్బందులు పడుతుంటే దాన్ని అభివృద్ధి అనలేం" అని ఆయన విమర్శించారు.

## విద్యార్థులు వెల్లడించిన దీనస్థితి:

భూపాలపల్లి మెడికల్ కళాశాలను సందర్శించి విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడిన అనంతరం డా. రాజ్‌కుమార్ మీడియాతో మాట్లాడారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు:

**వసతి గృహాలు:** హాస్టల్ సౌకర్యం అధ్వాన్నం
**పారిశుధ్యం:** కనీస మరుగుదొడ్లు, తాగునీటి వసతి లేదు
**విద్యా వసతులు:** లెక్చర్ హాళ్లు, లైబ్రరీ, ల్యాబ్‌లు నామమాత్రం
**ఇతర సమస్యలు:** రవాణా సౌకర్యం లేదు, స్కాలర్‌షిప్‌లు అందడం లేదు, అధ్యాపకుల కొరత

జగిత్యాల, సిరిసిల్ల సహా కొత్తగా ఏర్పాటైన అన్ని ప్రభుత్వ మెడికల్ కళాశాలల్లో ఇదే పరిస్థితి నెలకొందని, వెంటనే ప్రభుత్వం కళాశాలల వారీగా సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

## రెండు ప్రభుత్వాలదీ ఒకే తీరు - విద్యార్థులే బలి:

గత బీఆర్ఎస్ ప్రభుత్వం హడావుడిగా మౌలిక వసతులు లేకుండానే కళాశాలలు ప్రారంభించిందని, మార్పు తెస్తామని వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఆ అస్తవ్యస్త వ్యవస్థను సరిదిద్దడంలో విఫలమైందని ఆరోపించారు. "బీఆర్ఎస్ అసంపూర్తి వ్యవస్థను సృష్టిస్తే, కాంగ్రెస్ దాన్ని సరిచేయలేకపోయింది. చివరకు నష్టపోతున్నది మెడికల్ విద్యార్థులే" అని ఆవేదన వ్యక్తం చేశారు.

## జనసేన డిమాండ్లు:

**1. వెంటనే కళాశాలల వారీగా విచారణ:** అన్ని కొత్త మెడికల్ కళాశాలల్లో పరిస్థితిని అంచనా వేయాలి.

**2. చీవీజ నిబంధనల ప్రకారం వసతులు:** మౌలిక వసతులు, ఫ్యాకల్టీ, ల్యాబ్‌లు, హాస్టల్, లైబ్రరీ తప్పనిసరిగా కల్పించాలి.

**3. విద్యార్థి సమస్యల పరిష్కారం:** హాస్టల్, విద్య, రవాణా, స్కాలర్‌షిప్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి.

**4. గుర్తింపు రద్దు, కెరీర్ నాశనం కాకముందే చర్య:** అనుమతులు రద్దయ్యే వరకు, విద్యార్థుల భవిష్యత్తు నాశనమయ్యే వరకు వేచి చూడకుండా ఇప్పుడే సరిదిద్దాలని హెచ్చరించారు.

## ప్రభుత్వం స్పందించకుంటే ఆందోళన తప్పదు - డా. రాజ్‌కుమార్ హెచ్చరిక:

"ప్రభుత్వం స్పందించకపోతే జనసేన కొత్త మెడికల్ కళాశాలలన్నీ ఒకదాని తర్వాత ఒకటి పర్యటించి, విద్యార్థులతో నేరుగా మాట్లాడి ప్రతి లోపాన్ని ప్రజల ముందు పెడుతుంది. మెడికల్ విద్యార్థులు ఒంటరి కాదు – వారి న్యాయమైన సమస్యలు పరిష్కారమయ్యే వరకు జనసేన అండగా ఉంటుంది" అని డా. బండారి రాజ్‌కుమార్ స్పష్టం చేశారు.

# పూల పండుగకు వేళాయె..

## వీణవంకలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



- తొలి రోజు ఎంగిలిపూల బతుకమ్మతో పల్లెల్లో పండుగ శోభ

**(వీణవంక, జోర్దార్ ప్రతినిధి)**తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబరాలు వీణవంక మండలవ్యాప్తంగా శనివారం ఎంగిలిపూల బతుకమ్మతో వైభవంగా ప్రారంభమయ్యాయి. ప్రకృతిలో లభించే రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, పసుపుతో గౌరమ్మను ప్రతిష్ఠించి మహిళలు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అనంతరం ఆటపాటలు, బతుకమ్మ పాటలతో సందడి చేస్తూ పండుగ ఆనందాన్ని పంచుకున్నారు.

కొత్త దుస్తులు ధరించిన ఆడపడుచులు, చిన్నారుల సందడితో గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది. ఎంగిలిపూల బతుకమ్మ నుంచి సద్దుల బతుకమ్మ వరకు తొమ్మిది రోజులపాటు వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు మండలంలోని 26 గ్రామ పంచాయతీల పరిధిలో సర్పంచులు, అధికారులు ఏర్పాట్లు చేపట్టారు.

# కోల్ ఇండియా బాడీ బిల్డింగ్ పోటీలకు ఎంపికైన ఎరుకల రాజు

- అభినందించిన స్కై జిమ్ నిర్వాహకులు.

**బెల్లంపల్లి జోర్దార్ ప్రతినిధి:**గోలేటి సి ఈ ఆర్ క్లబ్బులో శుక్రవారం జరిగిన సింగరేణి సంస్థ స్థాయి బాడీ బిల్డింగ్ పోటీలలో మందమర్రి కేకే 5 గనిలో ఎలక్ట్రిషన్ గా పనిచేస్తున్న ఎరుకుల రాజు, పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచి కోలిండియా పోటీలకు ఎంపికయ్యాడనీ, యాజమాన్యం తెలిపింది. రాజు 80 కిలోల విభాగంలో పాల్గొనగా, మరో కార్మికుడు కృష్ణస్వామి 55 కిలోల విభాగంలో పాల్గొని ద్వితీయ స్థానం పొందారు. త్వరలో కోల్ ఇండియా స్థాయిలో జరిగే పోటీలలో రాజు పాల్గొంటారనీ, రాజు కోల్ ఇండియా పోటీలకు ఎంపిక కావడం పట్ల బెల్లంపల్లి స్కై జిమ్ నిర్వాహకులు పి. సదానందం, జిల్లా క్యారం అసోసియేషన్ కార్యదర్శి టి. రాజన్న, సీనియర్ క్రీడాకారులు అభినందనలు తెలిపారు.



# ఫిట్‌నెస్ లేక పక్కకు తప్పుకున్న పాండ్యా..



**రాంచీలో సంజూ సునామీ.. సెంచరీ మిస్సవడంతో పాటు చెత్త రికార్డు నమోదు**

వెస్టిండీస్?తో రాంచీ వేదికగా జరిగిన రెండో టీ20 మ్యాచ్‌లో భారత వికెట్ కీపర్ సంజూ శాంసన్ తన అద్భుతమైన బ్యాటింగ్‌తో మళ్లీ ఫామ్ లోకి వచ్చాడు. కరేబియన్ బౌలర్లపై ఆరంభం నుంచే విరుచుకుపడిన సంజూ కేవలం 41 బంతుల్లో 9 ఫోర్లు, 4 సిక్సర్ల సాయంతో ఏకంగా 82 పరుగులు సాధించాడు. ఈ దూకుడు ఇన్నింగ్స్ కారణంగానే భారత జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 249 పరుగుల భారీ స్కోరును నమోదు చేయడం సాధ్యమైందిమరోసరి సెంచరీ మిస్సయిన శాంసన్‌అద్భుతమైన ఫామ్‌లో కనిపిస్తున్నప్పటికీ సంజూ శాంసన్‌కు సెంచరీ చేసే అదృష్టం మాత్రం దక్కలేదు. సెంచరీకి చేరువవుతున్న సమయంలో కీలక తరుణంలో వికెట్ సమర్పించుకుని నిరాశగా పెవిలియన్ చేరాల్సి వచ్చింది. ఈ ఏడాదిలో ఇలా సెంచరీ చేజార్చుకోవడం సంజూకు ఇది మూడోసారి కావడం గమనార్హం.ఆ జాబితాలో చెత్త రికార్డుఅంతర్జాతీయ టీ20 క్రికెట్ చరిత్రలో ఒకే క్యాలెండర్ ఇయర్లో మూడుసార్లు 80 నుంచి 90 పరుగుల మధ్యలో అవుట్ అయిన ప్రపంచంలోని మొట్టమొదటి బ్యాటర్‌గా సంజూ శాంసన్ చెత్త రికార్డు మూటగట్టుకున్నాడు. రాంచీలో 82 పరుగుల వద్ద వెనుదిరిగిన ఆయన, అంతకుముందు అహ్మదాబాద్ వేదికగా న్యూజిలాండ్‌పై 89 పరుగులు, అలాగే వాంఖడే స్టేడియంలో ఇంగ్లాండ్‌పై 89 పరుగులు చేసి తృటిలో సెంచరీలు కోల్పోయారు. ఈ మూడు మ్యాచ్‌లలోనూ శతకం సాధించి ఉంటే విమర్శకులు ఎప్పుడో మౌనంగా ఉండేవారు.మ్యాచ్ అనంతరం తన ఇన్నింగ్స్ గురించి మాట్లాడుతూ సంజూ కొన్ని కీలక విషయాలు పంచుకున్నారు. ప్రాక్టీస్ సెషన్‌లోనే పిచ్ స్వభావం తనకు అర్థమైందని, బంతి వేగంగా వస్తుందని ముందే అంచనా వేసినట్లు తెలిపారు. ప్రతి బంతిని పెద్ద షాట్ ఆడాలనే ఉద్దేశంతోనే క్రీజులోకి దిగానని, మైదానంలో ఎలాంటి ముందుస్తు ప్లాన్లు వేసుకోకుండా కేవలం పరిస్థితులకు తగినట్లుగా ఆడటానికే ప్రాధాన్యత ఇస్తానని స్పష్టం చేశారు.దేశం కోసం ఆడడమే ముఖ్యం

క్రికెట్‌లో ఫలితాలు ఎప్పుడూ ఒకేలా ఉండవని, ఒక ప్రొఫెషనల్ ఆటగాడిగా ఎల్లప్పుడూ ఒత్తిడిని ఎదుర్కొంటూనే దేశం కోసం ఉత్తమ ప్రదర్శన ఇవ్వడమే తన ప్రధాన కర్తవ్యమని

# కోహ్లీ నుంచి సచిన్ వరకు.. వన్డేల్లో వేగంగా 9,000 పరుగులు చేసిన టాప్-5 బ్యాటర్లు వీళ్లే




: వన్డే క్రికెట్ చరిత్రలో 9,000 పరుగుల మైలురాయిని చేరుకోవడం ఏ బ్యాటర్‌కైనా ఎంతో ప్రతిష్టాత్మకం. తక్కువ ఇన్నింగ్స్‌లలో ఈ ఘనత సాధించడం వారి స్థిరమైన ప్రదర్శనకు నిదర్శనం. ఈ జాబితాలో భారత క్రీడాకారులు తమ ఆధిపత్యాన్ని స్పష్టంగా చాటుకున్నారు. ప్రపంచంలోని టాప్-5 ఫాస్టెస్ట్ బ్యాటర్లలో ఏకంగా నలుగురు టీమిండియా దిగ్గజాలే ఉండటం భారత క్రికెట్ రికార్డుల ప్రాముఖ్యతను స్పష్టం చేస్తోంది.విరాట్ కోహ్లీ -- 194 ఇన్నింగ్స్‌లుభారత రన్ మెషిన్ విరాట్ కోహ్లీ వన్డేల్లో అత్యంత వేగంగా 9,000 పరుగులు పూర్తి చేసిన ఆటగాడిగా ప్రపంచ రికార్డు సృష్టించాడు. ఈ మైలురాయిని చేరుకోవడానికి కోహ్లీకి కేవలం 202 మ్యాచ్‌లు, 194 ఇన్నింగ్స్‌లు మాత్రమే పట్టాయి. నిలకడైన బ్యాటింగ్ తీరు, గొప్ప ఛేజింగ్ స్కిల్స్‌తో విరాట్ ఈ ఆల్-టైమ్ రికార్డులో మొదటి స్థానంలో నిలిచి తన అగ్రస్థానాన్ని కాపాడుకుంటున్నాడు.

ంసకర బ్యాటర్ ఏబీ డివిలియర్స్ ఈ జాబితాలో రెండో స్థానంలో నిలిచాడు. మైదానం నలుమూలలా వినూత్న షాట్లతో విరుచుకుపడే డివిలియర్స్ 214 మ్యాచ్‌లలో 205 ఇన్నింగ్స్‌లు ఆడి 9,000 పరుగుల మార్కును దాటాడు. తన వేగవంతమైన బ్యాటింగ్ శైలితో ఎన్నో మ్యాచ్‌ల్లో సౌతాఫ్రికాకు ఒంటిచేత్తో విజయాలు అందించిన ఘనత ఇతనికి ఉంది

రోహిత్ శర్మ -- 217 ఇన్నింగ్స్‌లుటీమిండియా స్టార్ ఓపెనర్ రోహిత్ శర్మ (హిట్‌మ్యాన్) ఈ రికార్డు జాబితాలో మూడో స్థానాన్ని కైవసం చేసుకున్నాడు. రోహిత్ 224 మ్యాచ్‌లలో 217 ఇన్నింగ్స్‌లు తీసుకుని ఈ మైలురాయిని అధిగమించాడు. వన్డేల్లో మూడు ద్విశతకాలు సాధించిన ఏకైక క్రీడాకారుడిగా రోహిత్ శర్మ క్రీడా ప్రపంచంలో ప్రత్యేక గుర్తింపు పొందారు.సౌరవ్ గంగూలీ, సచిన్ టెండూల్కర్మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ 236 మ్యాచ్‌లలో 228 ఇన్నింగ్స్‌లు ఆడి నాలుగో స్థానంలో

# వెస్టిండీస్ సిరీస్ గెలిచినా ఆనందం లేదు.



: భారత్-వెస్టిండీస్ వన్డే సిరీస్‌ను టీమిండియా 2-1తో గెలుచుకుంది. కానీ చివరి మ్యాచ్‌లో వచ్చిన ఓటమి భారత జట్టు లోపాలను బయటపెట్టింది. ముఖ్యంగా బౌలింగ్‌లో చివరి ఓవర్ల ప్రణాళిక, ఫీల్డింగ్ విషయంలో మరింత మెరుగుపడాల్సిన అవసరం ఉందని కెప్టెన్ శుభ్‌మన్ గిల్ స్వయంగా చెప్పాడు. 2027 వన్డే ప్రపంచకప్‌కు ఇంకా సమయం ఉన్నప్పటికీ.. ఈ లోపాలను సరిచేసుకోవడం చాలా ముఖ్యమని గిల్ అభిప్రాయపడ్డాడు. వెస్టిండీస్‌తో జరిగిన మూడు వన్డేల్లో భారత బ్యాటింగ్ విభాగం మంచి ప్రదర్శన ఇచ్చింది. కానీ బౌలింగ్, ఫీల్డింగ్‌లో మాత్రం కొన్ని సమస్యలు స్పష్టంగా కనిపించాయి. ముఖ్యంగా చివరి రెండు మ్యాచ్‌ల్లో వెస్టిండీస్ భారీ స్కోర్లు చేసింది. గువాహటిలో 405 పరుగులు చేసిన కరీబియన్ జట్టు.. మూడో వన్డేలో 352 పరుగుల లక్ష్యాన్ని కూడా ఛేదించి ంది. దీంతో భారత బౌలింగ్‌పై ప్రశ్నలు మొదలయ్యాయి. మూడో వన్డే తర్వాత గిల్ మాట్లాడుతూ.. చివరి ఓవర్లలో దాడి చేయాలా, ప్రొటెక్టివ్ గా బౌలింగ్ చేయాలా అన్న విషయంలో కొన్ని సందర్భాల్లో స్పష్టత లేకపోయిందని చెప్పాడు. ప్రత్యర్థి జట్టు ఐదు లేదా ఆరు వికెట్లు కోల్పోయినప్పుడు ఫీల్డ్ ఎలా సెట్ చేయాలన్న విషయంలో కూడా మరింత స్పష్టమైన ప్రణాళిక అవసరమని పేర్కొన్నాడు. ప్రపంచకప్ లాంటి పెద్ద టోర్నీలో ఇలాంటి చిన్న తప్పులు కూడా మ్యాచ్ ఫలితాన్ని మార్చే అవకాశం ఉంది.భారత జట్టు ఫీల్డింగ్ కూడా ఆశించిన స్థాయిలో లేదని గిల్ స్పష్టం చేశాడు. సిరీస్‌లో పలుమార్లు క్యాచ్‌లు జారవిడిచిన భారత ఆటగాళ్లు ప్రత్యర్థికి అదనపు అవకాశాలు ఇచ్చారు. గిల్ చెప్పిన లెక్కల ప్రకారం సిరీస్ మొత్తంలో సుమారు ఆరు నుంచి ఏడు క్యాచ్‌లు చేజారాయి. ప్రపంచకప్‌కు వెళ్లే ముందు ఫీల్డింగ్‌ను అత్యుత్తమ స్థాయికి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని భారత కెప్టెన్ పేర్కొన్నాడు.న్యూచండీగఢ్‌లో జరిగిన మూడో వన్డేలో భారత్ మొదట బ్యాటింగ్ చేసి 50 ఓవర్లలో 7 వికెట్లకు 351 పరుగులు చేసింది. కేఎల్ రాహుల్ అజేయంగా 129 పరుగులు చేయగా.. రోహిత్ శర్మ 92 పరుగులతో రాణించాడు. 352 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన వెస్టిండీస్‌కు కెప్టెన్ షాయ్ హోప్ అద్భుతమైన అజేయ 162 పరుగులతో విజయాన్ని అందించాడు. 48.2 ఓవర్లలో ఐదు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని చేరుకుంది. వన్డేల్లో వెస్టిండీస్‌కు ఇదే అత్యధిక విజయవంతమైన ఛేజ్‌గా నిలిచింది..వెస్టిండీస్ సిరీస్‌లో భారత్ పలువురు యంగ్ ప్లేయర్లకు అవకాశాలు ఇచ్చింది. జస్ప్రీత్ బుమ్రా ఏషియన్ గేమ్స్‌లో ఉండటంతో పాటు హార్దిక్ పాండ్యా ఫిట్‌నెస్ సమస్యల కారణంగా అందుబాటులో లేకపోవడంతో బౌలింగ్ విభాగంలో కొత్త కాంబినేషన్లను టెస్ట్ చేశారు. అన్షుల్ కాంబోజ్, గుర్నూర్ బ్రార్, నమన్ ధీర్, ఆకిబ్ నబీ వంటి

# కాసుల వర్షం కురిపించిన కండోమ్ కంపెనీ షేర్లు..



భారత స్టాక్ మార్కెట్‌లో కొన్ని కంపెనీల షేర్లు దీర్ఘకాలంలో అద్భుతమైన రాబడులను అందిస్తూ ఇన్వెస్టర్ల దృష్టిని ఆకర్షిస్తుంటాయి. అలాంటి కంపెనీల్లో ఒకటి. కండోమ్‌లు, ఇతర నిరోధక ఉత్పత్తులను తయారు చేసే ఈ కంపెనీ షేరు గత పదేళ్లలో సుమారు 14,057 శాతం రాబడిని అందించినట్లు నివేదికలు చెబుతున్నాయి. దీంతో ఈ స్టాక్ మరోసారి మార్కెట్‌లో చర్చనీయాంశంగా మారింది.

కుపిడ్ లిమిటెడ్ అంటే ఏమిటి?కుపిడ్ లిమిటెడ్ భారతదేశానికి చెందిన ఒక తయారీ సంస్థ. ఈ కంపెనీ పురుషుల కండోమ్‌లు, మహిళల కండోమ్‌లు, నీటి ఆధారిత లూబ్రికెంట్ జెల్లీ, వైద్య పరీక్షలకు ఉపయోగించే ×ఎణ కిట్లను తయారు చేస్తుంది. కంపెనీకి స్వంత పరిశోధన, అభివృద్ధి కేంద్రం కూడా ఉంది. అంతర్జాతీయ మార్కెట్లలోనూ తన ఉత్పత్తులను విక్రయిస్తోంది.పదేళ్లలో 14,057 శాతం రాబడి.. ఎంత పెరిగింది?కుపిడ్ లిమిటెడ్ షేరు పదేళ్ల కాలంలో సుమారు 14,057 శాతం రాబడిని అందించింది. అంటే, షేరు ధరలో వచ్చిన పెరుగుదల దీర్ఘకాలిక ఇన్వెస్టర్లకు గణనీయమైన లాభాలను అందించింది. అయితే, ఈ రాబడి గత పనితీరుకు సంబంధించినది మాత్రమే. భవిష్యత్తులోనూ ఇదే స్థాయిలో లాభాలు వస్తాయని హామీ లేదు.కుపిడ్ లిమిటెడ్ షేరు బీఎస్ఈలో సుమారు 3 శాతం పెరిగి రూ.368 స్థాయిలో కొత్త గరిష్ఠాన్ని తాకింది.కాలవ్యవధి నివేదించిన షేరు పెరుగుదల, రాబడి

ఒక నెలలో సుమారు 28%, ఆరు నెలల్లో 289% కంటే ఎక్కువ, అదే ఒక సంవత్సరంలో 650% కంటే ఎక్కువ, రెండు సంవత్సరాలలో సుమారు 2,121%, మూడు సంవత్సరాలలో సుమారు 8,605%, ఐదు సంవత్సరాలలో సుమారు 15,301% శాతం పెరుగుదల నమోదైనట్లు కంపెనీ నివేదికలు చెబుతున్నాయి. కండోమ్‌లు, ఇతర వ్యక్తిగత ఆరోగ్య ఉత్పత్తులను తయారు చేసే కుపిడ్ లిమిటెడ్ షేరు గత పదేళ్లలో అందించిన భారీ రాబడితో ఇన్వెస్టర్ల దృష్టిని ఆకర్షించింది. అయితే, గతంలో వచ్చిన లాభాలు భవిష్యత్తులోనూ వస్తాయని చెప్పలేం. పెట్టుబడి పెట్టే ముందు పూర్తి వివరాలను పరిశీలించి, అవసరమైతే ఆర్థిక సలహాదారుని సంప్రదించాలి.బోనస్ షేర్లను ఎప్పుడు, ఎక్కడ ఇచ్చారు?

ఈ కంపెనీ తన వాటాదారులను చాలా సంతోషపెట్టింది. ఈ కంపెనీ మార్చి 2026లో ఒక షేరుకు 4 (1:4) బోనస్ షేర్లను ఇచ్చింది. అంతకుముందు, 2024లో 1:1 నిష్పత్తిలో, 2018లో 5:1 నిష్పత్తిలో బోనస్ షేర్లను ఇచ్చారు.

# రూ.20 వేలలోపే పెట్టుబడి.. ఇంటి నుంచే 5 బిజినెస్‌లు..



బిజినెస్ ప్రారంభించాలంటే లక్షల రూపాయలు అవసరమని చాలామంది భావిస్తారు. కానీ తక్కువ పెట్టుబడితో కూడా కొన్ని చిన్న వ్యాపారాలను ఇంటి నుంచే ప్రారంభించవచ్చు. ముఖ్యంగా డిజిటల్ మార్కెటింగ్, ఫుడ్, గిఫ్టింగ్, రీసెల్లింగ్ వంటి రంగాల్లో తక్కువ పెట్టుబడితో అవకాశాలు ఉన్నాయి. రూ.10 వేల నుంచి రూ.20 వేల బడ్జెట్‌తో ప్రారంభించగల ఐదు బిజినెస్ ఐడియాలు ఇవి.1. కస్టమైజ్డ్ గిఫ్టింగ్, ప్రింటింగ్ బిజినెస్

బర్త్‌డేలు, వివాహాలు, యానివర్సరీలు, పండుగలు, కార్పొరేట్ ఈవెంట్స్ సందర్భంగా కస్టమైజ్డ్ గిఫ్ట్స్‌కు డిమాండ్ ఉంటుంది. మగ్స్, టీ-షర్ట్స్, కుషన్స్, కీచైన్లు వంటి వస్తువులపై పేర్లు, ఫొటోలు లేదా ప్రత్యేక సందేశాలను ప్రింట్ చేసి విక్రయించవచ్చు. ఈ బిజినెస్‌ను ప్రారంభించడానికి సుమారు రూ.12 వేల నుంచి రూ.18 వేల వరకు పెట్టుబడి అవసరం కావచ్చు. ఉదాహరణకు రూ.80-100 వరకు తయారీ ఖర్చయ్యే కస్టమైజ్డ్ మగ్‌ను మార్కెట్‌లో రూ.250-350 వరకు విక్రయించే అవకాశం ఉంటుంది. అయితే వాస్తవ లాభం ముడిసరుకు, మార్కెటింగ్, ఆర్డర్ల సంఖ్యపై ఆధారపడి ఉంటుంది.ఉద్యోగులు, విద్యార్థులు, బిజీగా ఉండే కుటుంబాల్లో ఇంటి వంటలకు డిమాండ్ ఉంటుంది. అందుకే ఇంటి నుంచే రెడీ-టు-కుక్ లేదా ఫ్రోజెన్ ఫుడ్ తయారు చేసి విక్రయించే అవకాశం ఉంది. పరాటా బేస్, థేప్లా, అల్లం-వెల్లుల్లి పేస్ట్, సమోసాలు, కబాబ్‌లు, ఇంట్లో తయారు చేసిన మసాలాలు వంటి ఉత్పత్తులను తయారు చేయవచ్చు. ప్రారంభ పెట్టుబడి సుమారు రూ.8 వేల నుంచి రూ.15 వేల వరకు ఉండవచ్చని కథనం పేర్కొంటోంది. ప్యాకేజింగ్, సీలింగ్ మెషిన్, ముడి పదార్థాలు వంటి వాటికి ఖర్చు అవుతుంది. ముందుగా 20-30 మంది రెగ్యులర్ కస్టమర్లను సంపాదించుకోవడం ద్వారా వ్యాపారాన్ని క్రమంగా పెంచుకోవచ్చు.

గమనిక: ఆహార వ్యాపారం ప్రారంభించేటప్పుడు స్థానిక నిబంధనలు, అవసరమైన లైసెన్సులు, పరిశుభ్రత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలి.

# అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ సేల్స్‌లో ఆఫర్లు చూసి మోసపోవద్దు.




ప్రతి సంవత్సరం మాదిరిగానే.. ఈ సంవత్సరం కూడా ఆన్‌లైన్ షాపింగ్ ప్లాట్‌ఫారమ్‌లు భారీ సేల్స్‌తో వినియోగదారులను ఆకర్షిస్తున్నాయి. అక్టోబర్ 8 నుండి ఫ్లిప్‌కార్ట్ బిగ్ బిలియన్ డేస్, అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ సేల్స్ ప్రారంభమయ్యాయి. అలాగే మింత్రా, మీషో వంటి ఇతర ప్లాట్‌ఫారమ్‌లలో కూడా ప్రత్యేక సేల్స్ ప్రారంభమయ్యాయి. గత సంవత్సరం అన్ని ప్లాట్‌ఫారమ్‌లు కలిపి 1.2 లక్షల కోట్ల వ్యాపారం చేయగా.. ఈ సంవత్సరం ఇది 1.5 లక్షల కోట్ల మార్కును చేరుకుంటుందని అంచనాలు ఉన్నాయి. ఈ భారీ వ్యాపారం వెనుక వినియోగదారులకు నిజమైన ప్రయోజనాలు ఉన్నాయా.. లేదా అనేది ఒక ముఖ్యమైన ప్రశ్న. సేల్స్ సమయంలో అమెజాన్ లేదా ఫ్లిప్‌కార్ట్ వెబ్‌సైట్‌లను తెరిస్తే.. ఫోన్‌లపై 40 శాతం, హోమ్ అప్లయెన్సెస్, టీవీలపై 65 శాతం, టాయ్స్‌పై 80 శాతం వరకు ఆఫర్లు కనిపిస్తాయి. అయితే ఈ ఆఫర్లన్నీ నిజమైనవి కావు. వీటిలో కొన్ని జెన్యూన్ ఆఫర్లు ఉండగా.. చాలా వరకు నకిలీ ఆఫర్లు ఉంటాయి. ఈ నకిలీ ఆఫర్ల పట్ల వినియోగదారులు చాలా జాగ్రత్తగా ఉండాలి.ఈ మాయలో పడొద్దు.కొన్ని ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లు సేల్స్‌కు 3 నుంచి 4 రోజుల ముందు ప్రోడక్టుల రెగ్యులర్ ధరలను 30 శాతం నుండి 40 శాతం వరకు పెంచుతాయి. ఆ తర్వాత సేల్ సమయంలో ఆ పెంచిన ధరను కొట్టేసి.. 30 శాతం డిస్కౌంట్ అని ప్రకటించి అసలు రెగ్యులర్ ధరకే వస్తువులను విక్రయిస్తాయి. ఉదాహరణకు ఒక ప్రోడక్ట్ రెగ్యులర్ ధర రూ.10 వేలుగా ఉంటే.. సేల్స్‌కు ముందు దాన్ని రూ.13 వేలకు పెంచుతారు. సేల్ స్టార్ట్ అయిన తర్వాత రూ. 10 వేలకు అమ్ముతారు. వినియోగదారులు 23 శాతం తగ్గిందని భావించి కొనుగోలు చేస్తారు. కానీ వాస్తవానికి రెగ్యులర్ ధరకే కొంటున్నారని వినియోగదారులు గమనించరు. ఒకవేళ కార్డ్ ఆఫర్లు ఉంటే.. అప్పుడు కొంత బెనిఫిట్ పొందవచ్చు. ఈ సేల్స్ టైమ్‌లో చాలా మంది చేసే మరో తప్పు “ఇంపల్స్ బయింగ్”. అంటే అవసరం లేని వస్తువులను కేవలం ఆఫర్లను చూసి కొనుగోలు చేయడం. ఒక వ్యక్తికి ఇప్పటికే ఐఫోన్ ఉన్నప్పటికీ.. సేల్స్‌లో రూ.80 వేల ఐఫోన్ రూ.65,000కి లభిస్తుందని చెప్పి కొనుగోలు చేస్తుంటారు.

ఆదివారం,
అక్టోబర్ 11 2026

RNI NO.TGTEL/25/A5224
జోర్దార్
JORDAR TELUGU DAILY
తెలుగు దినపత్రిక
అవినీతి అంతం - మా పంతం



ఒకప్పుడు తన అందచందాలతో పాటు అభినయంతోనూ ప్రేక్షకులను ఆకట్టుకున్న నటి నమిత గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. దక్షిణాది సినీ పరిశ్రమలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఈ అందాల తార.. తెలుగుతో పాటు తమిళ సినిమాల్లోనూ నటించి అభిమానులను సంపాదించుకుంది. ప్రస్తుతం సినిమాలకు దూరంగా ఉంటూ కుటుంబ జీవితానికి ప్రాధాన్యత ఇస్తున్న నమితకు సంబంధించిన పాత ఇంటర్వ్యూ వ్యాఖ్యలు ఇప్పుడు మరోసారి చర్చనీయాంశంగా మారాయి. ముఖ్యంగా తమిళ బిగ్ బాస్ షోలో తన అనుభవాలు, సోషల్ మీడియాలో ఎదురైన వ్యక్తిగత దూషణల గురించి ఆమె చేసిన వ్యాఖ్యలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి.తమిళ బిగ్ బాస్ రియాలిటీ షోలో పాల్గొన్న నమిత.. ఆ కార్యక్రమంలో పోటీదారులు ఎలా వ్యవహరిస్తారనే విషయంపై తన అభిప్రాయాలను పంచుకున్నారు. బిగ్ బాస్ హౌస్‌లో ఉన్నవారికి ప్రధానంగా రెండు మార్గాలు ఉంటాయని ఆమె అభిప్రాయపడ్డారు. ఒకటి తమ నిజమైన వ్యక్తిత్వాన్ని బయటపెడుతూ సహజంగా ఉండటం. అయితే అలా ఉన్నప్పుడు విమర్శలు, అవమానాలు, అపార్థాలు ఎదుర్కోవాల్సి రావచ్చని తెలిపారు. మరోవైపు, ప్రేక్షకుల అభిరుచిని అర్థం చేసుకుని అందుకు అనుగుణంగా వ్యవహరించడం రెండో మార్గమని వివరించారు.తమిళ బిగ్ బాస్ రియాలిటీ షోలో పాల్గొన్న నమిత.. ఆ కార్యక్రమంలో పోటీదారులు ఎలా వ్యవహరిస్తారనే విషయంపై తన అభిప్రాయాలను పంచుకున్నారు. బిగ్ బాస్ హౌస్‌లో ఉన్నవారికి ప్రధానంగా రెండు మార్గాలు ఉంటాయని ఆమె అభిప్రాయపడ్డారు. ఒకటి తమ నిజమైన వ్యక్తిత్వాన్ని బయటపెడుతూ సహజంగా ఉండటం. అయితే అలా ఉన్నప్పుడు విమర్శలు, అవమానాలు, అపార్థాలు ఎదుర్కోవాల్సి రావచ్చని తెలిపారు. మరోవైపు, ప్రేక్షకుల అభిరుచిని అర్థం చేసుకుని అందుకు అనుగుణంగా వ్యవహరించడం రెండో మార్గమని వివరించారు.మూడు నెలల పాటు ప్రేక్షకులను ఆకట్టుకునేలా ప్రవర్తించడం, అవసరమైన సందర్భాల్లో భావోద్వేగాలను ప్రదర్శించడం ద్వారా వారి సానుభూతిని పొందవచ్చని పేర్కొన్నారు. కొందరు ఏడుస్తూ ప్రేక్షకులకు దగ్గరవ్వడానికి ప్రయత్నిస్తే, మరికొందరు తమ డ్యాన్స్‌తో ఆకట్టుకోవచ్చని అభిప్రాయపడ్డారు. అయితే నిజాయితీగా ఉంటూ తమ సహజ స్వభావంతో వ్యవహరించే వారిని అందరూ అర్థం

## బిగ్ బాస్ వల్ల నాపై నీచంగా కామెంట్స్ చేశారు



తెలుగు చిత్ర పరిశ్రమలో ఒకప్పుడు స్టార్ హీరోయిన్‌గా వెలుగొందిన నటీమణుల్లో మాధవి కూడా ఒకరు. తన అందం, అభినయంతో ప్రేక్షకులను ఆకట్టుకున్న ఆమె.. అగ్ర హీరోల సరసన ఎన్నో విజయవంతమైన చిత్రాల్లో నటించి ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ముఖ్యంగా మెగాస్టార్ చిరంజీవి నటించిన 'ఖైదీ' సినిమాలో ఆమె పోషించిన పాత్ర, 'రగులుతోంది మొగలిపొద' పాట అప్పట్లో ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఇక 'మాతృదేవోభవ' సినిమాలో ఆమె కనబరిచిన నటన ఇప్పటికీ సినీ అభిమానుల మనసుల్లో చెరగని ముద్ర వేసింది. అయితే కెరీర్ మంచి ఊపులో ఉన్న సమయంలోనే సినిమాలకు దూరమైన మాధవి.. ఇప్పుడు కుటుంబంతో కలిసి విదేశాల్లో ప్రశాంతమైన జీవితాన్ని





## తెలుగులో తోప్ హీరోయిన్.. స్వామిజీ చెప్పాడని పెళ్లి చేసుకుంది.

గడుపుతున్నారు.
అసలు ఆమె సినీ ప్రయాణం ఎలా మొదలైంది? స్టార్ హీరోయిన్‌గా ఎదిగిన ఆమె సినిమాలకు ఎందుకు దూరమయ్యారు? రవీంద్రభారతిలో ఆమె ఇచ్చిన నాట్య ప్రదర్శనను చూసిన దర్శకుడు దాసరి నారాయణరావు.. ఆమె ప్రతిభకు ముగ్ధులై సినిమాల్లో నటించే అవకాశం ఇచ్చారని చెబుతారు.మొదట్లో ఒకే సినిమా చేసి తిరిగి తన సాధారణ జీవితానికి వెళ్లిపోవాలని భావించిన మాధవి.. తల్లిదండ్రుల అంగీకారంతో 'తూర్పు పడమర' చిత్రంలో నటించారు. ఈ సినిమా ద్వారానే ఆమె తెలుగు ప్రేక్షకులకు పరిచయమయ్యారు. అప్పటివరకు కనకవిజయలక్ష్మిగా ఉన్న ఆమె పేరును దర్శకుడు దాసరి నారాయణరావు మాధవిగా మార్చారు. ఆ తర్వాత ఈ పేరు తెలుగు సినీ పరిశ్రమలో ప్రత్యేక గుర్తింపును సంపాదించుకుంది. తొలి సినిమాతోనే నటిగా గుర్తింపు తెచ్చుకున్న మాధవికి ఆ తర్వాత వరుసగా అవకాశాలు వచ్చాయి.

రవీంద్రభారతిలో ఆమె ఇచ్చిన నాట్య ప్రదర్శనను చూసిన దర్శకుడు దాసరి నారాయణరావు.. ఆమె ప్రతిభకు ముగ్ధులై సినిమాల్లో నటించే అవకాశం ఇచ్చారని చెబుతారు.మొదట్లో ఒకే సినిమా చేసి తిరిగి తన సాధారణ జీవితానికి వెళ్లిపోవాలని భావించిన మాధవి.. తల్లిదండ్రుల అంగీకారంతో 'తూర్పు పడమర' చిత్రంలో నటించారు. ఈ సినిమా



## : వెంకటేశ్, ఐశ్వర్య రాయ్ కాంబోలో మిస్సైన సినిమా అదే..

టాలీవుడ్ పరిశ్రమలో లవ్ అండ్ యాక్షన్ ఎంటర్‌టైనర్లతో ఎన్నో బ్లాక్‌బస్టర్ హిట్లు అందించిన ప్రముఖ దర్శకుడు జయంత్ సి. పరాన్జీ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. విక్టరీ వెంకటేష్ హీరోగా తెరకెక్కిన 'ప్రేమించుకుందాం రా' చిత్రంతో దర్శకుడిగా టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన ఆయన, మొదటి సినిమాతోనే ఇండస్ట్రీ హిట్ కొట్టారు. తాజాగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆయన, తన సినిమా కెరీర్ ప్రారంభ రోజులకు సంబంధించిన కొన్ని ఆసక్తికరమైన విషయాలను, ముఖ్యంగా గ్లోబల్ బ్యూటీ ఐశ్వర్య రాయ్ కి సంబంధించిన ఒక షాకింగ్ నిజం బయటపెట్టారు. 'ప్రేమించుకుందాం రా' సినిమాలో హీరోయిన్ పాత్ర కోసం మొదట బాలీవుడ్ అగ్రరాజ్యం అందాల తార ఐశ్వర్య రాయ్‌ను సంప్రదించినట్లు జయంత్ సి. పరాన్జీ వెల్లడించారు. అయితే ఆ సమయంలో ఐశ్వర్య రాయ్ టాలీవుడ్‌కు లేదా అప్పటికి పెద్దగా పరిచయం లేని కొత్త నటి కావడంతో పాటు, ఆ పాత్రకు ఆమె అప్పటికి సరిగ్గా సరిపోరని భావించారట. అంతేకాకుండా ఆమె అప్పటికీ ఇంకా స్టార్ హీరోయిన్‌గా స్థిరపడకపోవడం, సినిమా కథకు అనుగుణంగా ఒక ప్రసిద్ధ లేదా సరికొత్త ముఖం కావాల్సి రావడంతో ఆ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పంచుకున్నారు.ఆ తర్వాతే ఈ చిత్రంలో హీరోయిన్‌గా అంజలా జవేరిని ఎంపిక చేసినట్లు జయంత్ తెలిపారు. వికటేష్ సరసన అంజలా జవేరి నటన, వారిద్దరి ఆన్-స్క్రీన్ కెమిస్ట్రీ సినిమా విజయంలో కీలక పాత్ర పోషించాయి. రాయలసీమ నేపథ్యంలో సాగే ఈ ప్రేమకథ బాక్సాఫీస్ వద్ద సృష్టించిన సంచలనం గురించి అందరికీ తెలిసిందే. జయంత్ సి. పరాన్జీ కేవలం ఒక్క చిత్రంతోనే ఆగిపోకుండా టాలీవుడ్‌లోకి బాలీవుడ్ , ఇతర భాషల నుంచి ఎంతో మంది అందాల తారలను తెలుగు తెరకు పరిచయం చేసిన ఘనతను దక్కించుకున్నారు. ప్రీతి జింటా, సోనాలి బింద్రే, బిపాసా బసు, లీసా రే వంటి ప్రముఖులను తెలుగు చలనచిత్ర పరిశ్రమకు పరిచయం చేసిన ఘనత ఆయనకే దక్కుతుంది. టాలీవుడ్ స్టార్ హీరోలైన వెంకటేష్, చిరంజీవి, నాగార్జున, మహేష్ బాబు, పవన్ కళ్యాణ్

## 'ప్రేమలు' సినిమాకు జస్ట్ రూ.8 లక్షలే..



మలయాళం హీరోయిన్ మమితా బైజు ప్రస్తుతం దక్షిణాది సినీ పరిశ్రమలో స్టార్ నటిగా కొనసాగుతోంది. ఇప్పుడు ఆమె ఏది ముట్టుకున్నా బంగారంగా మారుతోంది. వరుసగా సినిమాలు చేస్తూ బ్యాక్ టు బ్యాక్ హిట్స్ అందుకుంటోంది. ఇక్కడ గమనించాల్సిన విషయమేమిటంటే.. మమితా బైజు చిత్ర పరిశ్రమలోకి వచ్చి దాదాపు 10 సంవత్సరాలు అయింది. అయితే రెండు సంవత్సరాల క్రితం విడుదలైన 'ప్రేమలు' సినిమా తో మమితా బైజు పేరు మార్మోగిపోయింది. ఆ తర్వాత కేవలం రెండు సంవత్సరాలలోనే, మమితా దక్షిణ భారతదేశంలో ఒక స్టార్ నటిగా ఎదిగింది. డిమాండ్, క్రేజ్ కు తగ్గట్టుగానే ఆమె పారితోషికం కూడా కేవలం రెండు సంవత్సరాలలో సుమారు 50 రెట్లు పెరిగింది. 2024లో విడుదలైన 'ప్రేమలు' సినిమాకు కేవలం 8 లక్షల రూపాయల పారితోషికం తీసుకున్న మమిత, ఇప్పుడు ఒక్కో సినిమాకు మూడు నుంచి నాలుగు కోట్ల రూపాయలు పారితోషికంగా అందుకుంటున్నారు. కేవలం రెండేళ్లలోనే ఆమె పారితోషికం గణనీయంగా పెరిగింది. ఇప్పటికీ ఆమె చేతిలో అనేక సినిమాలు ఉన్నాయి. మలయాళంలో అత్యధిక పారితోషికం తీసుకునే నటి కూడా మమిత బైజునే.కేరళలోని కోట్యాగకు చెందిన మమిత, 2017లో విడుదలైన 'సర్వోపరి పాలక్కారన్' చిత్రంతో సినిమా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది. కెరీర్ ప్రారంభంలో ఆమె పలు సినిమాల్లో చిన్న పాత్రలు సహాయక నటి పాత్రలు చేసింది. మమిత నటించిన కో-కో', 'దక్షిణ' చిత్రాలు సూపర్ హిట్ గా నిలిచినప్పటికీ ఆమెకు పెద్దగా గుర్తింపు రాలేదు. అయితే 2024లో విడుదలైన రొమాంటిక్ సినిమా 'ప్రేమలు'తో మమితా బైజు కెరీర్‌లో ఒక పెద్ద మలుపు వచ్చింది. ఈ సినిమాలో ఆమె 'రేణు' పాత్ర పోషించి యువత హృదయాలను గెలుచుకుంది. చాలా తక్కువ బడ్జెట్‌తో నిర్మించి, ప్రపంచవ్యాప్తంగా బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచిన ఈ సినిమా తర్వాత ఆమె తలరాత మారిపోయింది. 'ప్రేమలు' సినిమా తర్వాత మమితకు వరుసగా పెద్ద సినిమా అవకాశాలు వచ్చాయి. మమిత వరుసగా నాలుగు సూపర్ హిట్ చిత్రాలను అందించింది.



## మూడేళ్లు ఆ డైరెక్టర్ ఇంటి చుట్టూ తిరిగా.. నెలకు రూ.50 వేల జాబ్ కూడా వదిలేసా..

సినిమా రంగంలో సక్సెస్ సాధించిన ప్రతి దర్శకుడి వెనుకా ఒక ఆసక్తికరమైన ప్రయాణం ఉంటుంది. తెరపై కనిపించే పేరు, క్రేజ్ రావడానికి ముందు ఎన్నో అవమానాలు, ఎదురుచూపులు, రిజెక్షన్స్ ఎదుర్కొన్నవాళ్లు చాలామందే ఉన్నారు. అలాంటి కష్టాల నుంచి దర్శకుడిగా ఎదిగిన వారిలో శ్రీకాంత్ ఓదెల ఒకరు. దసరా, ది ప్యారడైజ్ వంటి చిత్రాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ఆయన.. ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన రోజులను తాజాగా ఓ ఇంటర్వ్యూలో గుర్తుచేసుకున్నారు. శ్రీకాంత్ ఓదెలకు చిన్నప్పటి నుంచే సినిమా అంటే ఆసక్తి. అయితే దర్శకుడిగా మారాలనే లక్ష్యంతో ఆయన వేసిన తొలి అడుగులు అంత సులభంగా సాగలేదు. ముఖ్యంగా తనకు ఎంతో ఇష్టమైన దర్శకుడు సుకుమార్ దగ్గర అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేయాలనే కోరికను నెరవేర్చుకోవడానికి చాలా కాలం ప్రయత్నించారట.ఇంటర్మీడియట్ చదువుతున్న సమయంలో శేషు అనే లెక్చరర్ ద్వారా సుకుమార్‌తో పరిచయం ఏర్పడే అవకాశం లభించిందని శ్రీకాంత్ తెలిపారు. ఆ పరిచయాన్ని ఉపయోగించుకుని సుకుమార్ టీమ్‌లో చేరేందుకు ప్రయత్నించినప్పటికీ అప్పట్లో అవకాశం దక్కలేదట. 'ఆర్య 2' తర్వాత అన్నపూర్ణ స్టూడియోలో సుకుమార్‌ను కలిసినట్లు శ్రీకాంత్ వెల్లడించారు. అప్పటి నుంచి ఆయన దగ్గర పనిచేయాలనే పట్టుదల మరింత పెరిగిందట. అవకాశం కోసం ఏకంగా మూడేళ్ల పాటు సుకుమార్ ఇంటి చుట్టూ తిరిగినట్లు చెప్పారు.రోజూ ఉదయం అపార్ట్‌మెంట్ దగ్గరకు వెళ్లి సుకుమార్‌ను



## బిగ్ బాస్ ఇంట్లో టెన్షన్.. ఆమె బ్యాక్ బిచ్చింగ్ స్టార్.. అతను కన్నింగ్

బిగ్ బాస్ ఇంట్లో మూడో వారం కెప్టెన్సీ కంటెండర్ టాస్కులు ఆసక్తికరంగా సాగుతున్నాయి. కంటెస్టెంట్ల మధ్య పోటీ, గొడవలు, భావోద్వేగాలు ఒకవైపు కొనసాగుతుండగా.. మరోవైపు ఇంటి సభ్యుల ఆటతీరుపై బయట ప్రేక్షకుల్లో ఉన్న అభిప్రాయాలను బిగ్ బాస్ స్క్రీన్‌పై చూపించడం హాట్ టాపిక్‌గా మారింది. ముఖ్యంగా షాలినీ, రాం ప్రసాద్, త్రిగుణ్, వర్షిణి, సుధీర్‌లపై వచ్చిన కామెంట్లు ఇంట్లో చర్చకు దారితీశాయి. కెప్టెన్సీ కంటెండర్ టాస్కుల్లో భాగంగా రెండు బజర్‌లను ముందుగా ఎవరు టచ్ చేశారనే దానిపై నరేష్, వంశీ మధ్య వివాదం తలెత్తింది. ఈ విషయాన్ని తేల్చే బాధ్యత త్రిగుణ్‌పై పడింది. మొదట నరేష్ ముందుగా బజర్ పట్టుకున్నాడని చెప్పిన త్రిగుణ్.. ఆ తర్వాత తన నిర్ణయాన్ని మార్చుకున్నాడు. చివరకు వంశీనే ముందుగా బజర్ టచ్ చేశాడని ప్రకటించాడు. ఒకవేళ తన నిర్ణయం తప్పయితే దానికి తానే బాధ్యత వహించి పనిష్మెంట్ తీసుకుంటానని త్రిగుణ్ చెప్పడం ఆసక్తికరంగా మారింది.
మరో టాస్క్‌లో వంశీ, ఝాన్సీ పోటీ పడగా.. ఝాన్సీ విజయం సాధించింది. దీంతో ఆమెకు కెప్టెన్సీ కంటెండర్‌గా నిలిచే అవకాశం రావడంతో పాటు ఫ్యామిలీ ఫోటోను పొందే ఛాన్స్ కూడా దక్కింది. అయితే తనకు లభించిన ఆప్షన్స్‌లో నరేష్‌కు సంబంధించిన లెటర్‌ను ఎంచుకున్న ఝాన్సీ.. దాన్ని ముక్కలు చేయడంతో నరేష్‌కు టెన్షన్ మొదలైంది. తర్వాత కంటెస్టెంట్లకు కాస్త రిలీఫ్ ఇచ్చేలా గార్డెన్ ఏరియాలోకి బిగ్ బాస్ భారీగా ఫుడ్ పంపించాడు. ఇంటి సభ్యులంతా కలిసి ఫుడ్‌ను ఎంజాయ్ చేశారు. కానీ ఆ ఆనందం

Printed, published &owned. By ravula rajesham printed at. JORDAR publication H.NO.2-5_146 . jammikunta.dist. karimnagar Telangana state 505122..editor.ravula rajesham, email. editor jordar@gmail.com. cellphone 7780185674 PRGi numberTG TEL/25/A5224